**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:351 | ఆదివారం జూలై 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రధాన్ రాజీనామా..

## గతంలోనూ రాజీనామా చేసిన మంత్రులు వీరే.!



- 2017: సురేశ్ ప్రభు నైతిక బాధ్యతతో రాజీనామా.
- 2008: ముంబయి దాడుల తర్వాత శివరాజ్ పాటిల్ వైదొలిగారు.
- 2000: మమతా బెనర్జీ రాజీనామా సమర్పించారు.
- 1999: గైసల్ ప్రమాదం తర్వాత నీతీశ్ కుమార్ రాజీనామా.
- 1993: విమాన ప్రమాదం తర్వాత మాధవరావు సింధియా రాజీనామా.
- 1962: చైనా యుద్ధం తర్వాత వీకే కృష్ణమేనన్ రాజీనామా.
- 1958: ముంద్రా కుంభకోణంతో టి.టి. కృష్ణమాచారి వైదొలిగారు.
- 1956: అరియాలూర్ ప్రమాదం తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా.
- 2018: ఆరోపణలతో ఎంజే అక్బర్ పదవికి రాజీనామా.

2లో

# చర్చలు సఫలం..

## ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన



దిల్లీ: నీట్ లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. పేజి 2లో ▶

## శాస్త్రీయ పరిశోధనలు, సహజ వ్యవసాయమే భవిష్యత్‌కు మార్గం



- గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్
- వ్యవసాయ రంగ సవాళ్లను అధిగమించేందుకు శాస్త్రీయ పరిశోధనలు, సహజ వ్యవసాయం అవసరం
- ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 58వ వార్షిక స్నాతకోత్సవం
- సహజ వనరుల నిర్వహణ, సుస్థిర వ్యవసాయ విధానాల అభివృద్ధే దేశానికి మార్గదర్శకం
- పత్తి శాస్త్రవేత్త కె. రవీంద్రనాథ్‌కు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం
- 2047 నాటికి రాష్ట్రాన్ని 100 శాతం సహజ వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు చేసి సమాజానికి సేవ చేయాలి

2లో




## ఆగస్టు 1న 'భోగాపురం విమానాశ్రయం' ప్రారంభం

- ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా నేటి నుంచి వారం రోజుల పాటు వేడుకలు
- అన్ని జిల్లాల్లో ప్రచార కార్యక్రమాలు, డిజిటల్ స్క్రీన్లు, డ్రోన్ షోలు
- విద్యార్థులకు పోటీలు, విజేతలకు ప్రధాని సభలో వీఐపీ సీటింగ్
- విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నిర్మించిన నూతన విమానాశ్రయం
- గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన, ఐటీ కెరీర్ ఎక్స్‌పో ఏర్పాట్లు

2లో

# ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' పథకం అమలు



- ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్స్
- కుటుంబ సభ్యులందరికీ ఆభా హెల్త్ ఐడీల జారీ
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెలీమెడిసిన్ సేవలు లభ్యం
- ప్రతి కుటుంబానికి పెన్షన్లు, రైతులకు రూ.20 వేల సాయం
- రూ.1,768 కోట్లతో వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి
- పాలనా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మంత్రులు సత్యకుమార్, నిమ్మల రామానాయుడు హాజరు




**కర్నూలు, జూలై 25 :**

**ఆగస్టు నుంచి సంజీవని పథకం**

ప్రజారోగ్యం కోసమే సంజీవని పథకాన్ని అందిస్తున్నామని, ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ఆభా హెల్త్ ఐడీలు జారీ చేస్తామని తెలిపారు.

**ముందస్తు వైద్య పరీక్షలు**

వ్యాధులు రాక ముందే గుర్తించడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం సంజీవని లక్ష్యమని చెప్పారు. 108, 104 సేవలు, ఈ-ఔషధి, ల్యాబ్ సేవలను ఒకే డిజిటల్ వ్యవస్థలోకి తెస్తామన్నారు. ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు.

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి



రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , పేజి 2లో ▶



## ఖరీఫ్-2024 పంటల బీమా నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం

- రూ.1,900 కోట్ల ప్రీమియం బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని హామీ
- రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ కానున్న బీమా పరిహారం నిధులు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి, జూలై 25 :**
గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 1,900 కోట్ల పంటల బీమా ప్రీమియాన్ని విడతలవారీగా చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఖరీఫ్-2024 పంటల బీమా బకాయిలను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించడంతో కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. పేజి 2లో ▶

## ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యం: బండి సంజయ్

హైదరాబాద్: 'పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యమని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందించారు. తమకు పార్టీ కంటే.. దేశమే ప్రధానమన్నారు. " ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల గొంతు వినడం, వారి మాటను గౌరవించడం,



2లో

## ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సహకరిస్తే ఉపేక్షించం: పవన్



అమరావతి: ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. స్మగ్లింగ్‌ను అడ్డుకునేందుకు కఠినమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సీడ్‌బాల్స్ పంపిణీపై అటవీశాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వెయ్యి ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్ విసురుతామన్నారు.

2లో

# సంపాదకీయం

## ఈ కుట్ర సిద్ధాంతాలకు కాలం చెల్లింది!

ఢిల్లీ అధికార కారిడార్లలో కుట్ర సిద్ధాంతాలు నిరంతరం వినిపిస్తూనే ఉంటాయి. నేటి రాజకీయ భారతంలో అవి గుసగుసల కంటే బిగ్గరగా వినిపిస్తున్నాయి. ఇప్పుడు అవి రాజకీయ ఆయుధాలుగా పరిణమించాయి. దేశ రాజధానిని కుదిపేసిన విద్యార్థుల నిరసనలతో సంబంధమున్న సోనమ్ వాంగ్‌చుక్, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) సభ్యులు తాజా కుట్ర సిద్ధాంతాలకు లక్ష్యాలుగా ఉన్నారు. ప్రశ్నపత్రాల లీక్‌లు, తగ్గిపోతున్న ఉద్యోగావకాశాలు, నియామకాల్లో జాప్యాలపై లక్షలాది యువ భారతీయులు ఎందుకంతగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారో అర్థం చేసుకోకుండా, వారి ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్నవారి ఉద్దేశాలను ప్రశ్నించేందుకే రాజకీయ పార్టీలు ప్రాధాన్యమిస్తున్నాయి.

వాంగ్‌చుక్, సీజేపీలు మోదీ ప్రభుత్వ 'రహస్య రాజ్య వ్యవస్థ' (డీప్ స్టేట్)లో భాగమే అని కాంగ్రెస్ శ్రేణుల్లో బాగా ప్రచారంలో ఉన్న ఒక సిద్ధాంతం చెబుతోంది. 'నీట్' పరీక్షల గందరగోళంపై ప్రజ్వరిల్లిన ఆందోళనల నుంచి రాజకీయలబ్ధి పొందకుండా కాంగ్రెస్‌ను నివారించేందుకే వాంగ్‌చుక్, సీజేపీని మోదీ సర్కార్ 'డీప్ స్టేట్' రంగంలోకి దించిందనేది ఆ సిద్ధాంత సారాంశం. ఇదొక అసాధారణ వాదన. దీనికి సాక్ష్యాధారాలు ఏవీ లేవు. అయితే వాస్తవాల కంటే అనుమానాలే మహా వేగంగా విస్తరిల్లి, వర్ధిల్లే వర్తమాన యుగంలో కుట్ర సిద్ధాంతాల శీఘ్రగతిన బాగా ప్రభావదాయక మవుతున్నాయి.

లద్దాఖ్‌కు మరింత స్వతంత్ర ప్రతిపత్తి నివ్వాలని డిమాండ్ చేస్తూ ఆ హిమాలయ ప్రాంతవాసులు ఏడాది క్రితం నిర్వహించిన ఆందోళనలో హింసాత్మక ఘటనలు సంభవించాయి. వాటికి సోనమ్ వాంగ్‌చుక్ బాధ్యుడు అనే ఆరోపణతో ఆయనను జాతీయ భద్రతా చట్టం కింద అరెస్ట్ చేశారు. ఆరు నెలలపాటు జైలు నిర్బంధంలో ఉన్న తరువాత విడుదల చేశారు. అరెస్ట్ చేయడానికి కారణాలు ఏమిటో ప్రభుత్వం చెప్పనే లేదు. వాంగ్‌చుక్ జైలులో ఉన్న సమయంలో బీజేపీ సామాజిక మాధ్యమాలలో ఆయనను విదేశీ నిధులు పొందుతున్న 'జాతి వ్యతిరేకి'గా చిత్రించారు. 'చైనా ఏజెంట్' అని కూడా ఆరోపించారు. తమ రాజకీయ కథనాలను సమర్థించుకోవడానికై వాంగ్‌చుక్ ఉపన్యాసాల నుంచి ఎంపిక చేసిన మాటలను ఉల్లేఖించారు.

ఇప్పుడు అదే వ్యక్తిని ఇంటెలిజెన్స్ బ్యూరో చేతుల్లో కీలుబొమ్మ అని కాంగ్రెస్ శ్రేణులు నిందిస్తున్నాయి. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న పోరాటం, రాహుల్‌గాంధీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వాంగ్‌చుక్‌ను ఉపయోగించుకుంటున్నారని ప్రధాన ప్రతిపక్షం ఆరోపిస్తోంది. 'చైనా ఏజెంట్'గా ఆరోపణలకు గురైన వ్యక్తి భారత ప్రభుత్వ ఏజెంట్‌గా ఎలా పరిణమించాడు? తమ నీడను చూసి జడుసుకునే రాజకీయవాదుల భయానుమానాలలోని అసంబద్ధతను వాంగ్‌చుక్‌పై ఈ నిందలు బహిర్గతం చేస్తున్నాయి.వాంగ్‌చుక్ నాకు రెండు దశాబ్దాలుగా తెలుసు. విద్యారంగం, పర్యావరణ పరిరక్షణలో ప్రశస్త కృషికి గాను 2008లో సీఎన్ఎన్--ఐబీఎన్ వార్తా సంస్థ వాంగ్‌చుక్‌ను 'రియల్ హీరో'గా గౌరవించి సత్కరించిన సందర్భంలో నేను ఆయనను మొదటిసారి కలుసుకున్నాను. ఆనాటి సభలో నటుడు అమిర్‌ఖాన్ కూడా ఉన్నారు. ఆ తరువాత ఆయన నటించిన 'త్రీ ఇడియట్స్' సినిమా వాంగ్‌చుక్ జీవితం నుంచి స్ఫూర్తి పొందినట్టుగా ప్రచారం జరిగింది. విద్యారంగంలో మౌలిక మార్పులకు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిపూర్తికి,

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

మొదటిపేజీ తరువాయి

40 శాతం వరకు ఎ÷-లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సహకరిస్తే ఉపేక్షించం: పవన్

మొదటిపేజీ తరువాయి

అటవీ విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎర్ర చందనం అక్రమ రవాణాను ఏ విధంగా అరికడుతున్నదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని తెలిపారు. కడప జిల్లాలో రూ. 1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై అధికారులతో మాట్లాడారు. ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతోపాటు వారికి సహకరిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్‌కు తెలియజేశారు.

## ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' పథకం అమలు

మొదటిపేజీ తరువాయి

**సంక్షేమ పథకాల అమలు**

రైతులకు రూ. 20 వేల సాయం, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2.0, గృహ సౌర విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రీసర్వే ద్వారా భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరుస్తున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి రీసర్వే పూర్తి చేస్తామని చెప్పారు.

**పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు**

రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన, పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కర్నూలు-బళ్లారి రైల్వే లైన్‌కు కేంద్రం ముందుకు రావడం హర్షణీయమన్నారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

**వేదవతి ఇరిగేషన్ ప్రాజెక్టు**

రూ. 1,768 కోట్లతో వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని వివరించారు.

**పాలనా సమీక్ష, సహాయం**

సమావేశం అనంతరం జిల్లా అధికార యంత్రాంగం పనితీరును సమీక్షించి, అధికారులను అభినందించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 197 కోట్ల చెక్కును అందజేశారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాలనా విధానాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1న 'భోగాపురం విమానాశ్రయం' ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 25 :**

**ఆగస్టు 1న ప్రధాని ప్రారంభం**

విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న భారత ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" థీమ్‌తో నేటి నుంచి ఆగస్టు 1 వరకు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు.

**కౌంట్‌డౌన్ స్క్రీన్లు, పోటీలు**

ఉత్తరాంధ్రలోని ముఖ్య కేంద్రాల్లో కౌంట్‌డౌన్ డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రధాని సభలో వీఐపీ సీటింగ్ కేటాయిస్తారు. ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, జీసీసీ ఆధ్వర్యంలో అరకు కాఫీ, పసుపు ఉత్పత్తుల ప్రదర్శనలు ఉంటాయి. మహిళలకు రంగోలీ, క్రీడా పోటీలు, జులై 31న విశాఖలో 5కే మారథాన్, భారీ డ్రోన్ షో నిర్వహించనున్నారు.

**జిల్లాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు**

జిల్లాల వారీగా జులై 25న విజయనగరంలో ప్రచార ప్రారంభం, 26న శ్రీకాకుళంలో పారిశ్రామిక సదస్సు, 28న పార్వతీపురం మన్యంలో ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, 29న అల్లూరి జిల్లాలో కాఫీ రైతుల సదస్సు, 30న అనకాపల్లిలో ఎన్నారైల కలయిక, 31న విశాఖలో ఐటీ కెరీర్ ఎక్స్‌పో జరగనున్నాయి. జులై 31న ప్రభుత్వ కార్యాలయాల అలంకరణ ఉంటుంది. ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని విశ్వనాథన్ కోరారు.

## శాస్త్రీయ పరిశోధనలు, సహజ వ్యవసాయమే భవిష్యత్‌కు మార్గం

మొదటిపేజీ తరువాయి

**బాపట్ల, జూలై 25 :**



వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను అధిగమించేందుకు శాస్త్రీయ పరిశోధనలు, సుస్థిర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయం అత్యంత అవసరమని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. బాపట్లలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 58వ వార్షిక స్నాతకోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ఆరు దశాబ్దాలుగా విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్య, పరిశోధనలు, విస్తరణ సేవల ద్వారా రైతు సమాజానికి విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన ఐసీఏఆర్ డైరెక్టర్ చి. శ్రీనివాసరావును అభినందించారు. పత్తి సాగు అభివృద్ధికి సేవలు అందించిన పదవీ విరమణ పొందిన పత్తి శాస్త్రవేత్త కె. రవీంద్రనాథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.



**సుస్థిర వ్యవసాయ ప్రాముఖ్యత**

వ్యవసాయం కేవలం ఆర్థిక కార్యకలాపం మాత్రమే కాదని, దేశ సంస్కృతి, ఆహార భద్రత, సమాజ శ్రేయస్సుకు పునాదిగా నిలుస్తుందని గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం వర్షాభావం, అతివృష్టి, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత, నేల సార నష్టం వంటి సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేల ఆరోగ్యం, నీటి వినియోగ సామర్థ్యం, సహజ వనరుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**సహజ వ్యవసాయం -- లక్ష్యాలు**

కరువును తట్టుకునే పంటలు, భూగర్భ జలాల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ద్వారా రాష్ట్రం సహజ వ్యవసాయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 100 శాతం సహజ వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందించారు. నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, రైతులకు శాస్త్రీయ సేవలందించడంలో విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని ప్రశంసించారు.

**యువతకు పిలుపు**

విద్య అనేది జ్ఞానంతో పాటు బాధ్యతను కూడా అందిస్తుందని పట్టభద్రులకు సూచించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. విజయం తర్వాత కృషిని ఆపవద్దు, అపజయం తర్వాత ప్రయత్నాన్ని మానవద్దన్న అబ్దుల్ కలాం సందేశాన్ని, వ్యవసాయం ఒక జీవన విధానమన్న ఎం.ఎస్. స్వామినాథన్ మాటలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో 50 మందికి డాక్టరేట్, 240 మందికి పీజీ, 1385 మందికి డిగ్రీ పట్టాలు అందజేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్ సంచాలకులు చి. శ్రీనివాసరావు, వర్సిటీ వైస్ చాన్సులర్ పి.వి. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి, ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చర్చలు సఫలం..

### ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన

మొదటిపేజీ తరువాయి

నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. " నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించింది"అని తెలిపారు.

**కేసులు ఎత్తేస్తాం: జేపీ నడ్డా**

నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఢిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. " విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం" అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు.

## ప్రధాన్ రాజీనామా..

### గతంలోనూ రాజీనామా చేసిన మంత్రులు వీరే.!

మొదటిపేజీ తరువాయి

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు వెల్లువెత్తడంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ (ఐష్ణుఱతీవఅసతీఋ ూతీఋఎష్ణుఅ) రాజీనామా చేశారు. యువత ఆకాంక్షలను గౌరవిస్తూ తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయితే, వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ పదవులకు రాజీనామా చేయడం ఇదే తొలిసారి కాదు. ప్రమాదాలు, కుంభకోణాల వంటి ఘటనలకు బాధ్యత వహిస్తూ గతంలో పలువురు కేంద్రమంత్రులు కుర్చీ దిగాల్సి వచ్చింది. వారెవరో ఓసారి చూద్దాం..

**2026: ధర్మేంద్ర ప్రధాన్ (విద్యాశాఖ మంత్రి)**

దేశంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీక్ ఆరోపణలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే కాక్రోచ్ జనతా పార్టీ, ఉద్యమ కారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆందోళనలు ఉధృతమయ్యాయి. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వీరు ప్రధానంగా డిమాండ్ చేయడంతో శనివారం (జులై 25) ఆయన రాజీనామా చేశారు.

**2017: సురేశ్ ప్రభు (రైల్వే మంత్రి)**

ప్రధాని మోదీ తొలి దఫా హయాంలో సురేశ్ ప్రభు రైల్వే మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో వరుసగా రైలు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ప్రభు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా సమర్పించారు. అయితే, ఆయన రాజీనామాను నాడు తిరస్కరించారు. కానీ, ఆ తర్వాత కొన్ని రోజులకే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రైల్వే శాఖను పీయూష్ గోయల్‌కు అప్పగించారు.

**2008: శివరాజ్ పాటిల్ (హోం మంత్రి)**

కేంద్రంలో యూపీఏ తొలి దఫా హయాంలో శివరాజ్ పాటిల్ కేంద్ర హోం శాఖ మంత్రిగా పనిచేశారు. వారు అధికారంలో ఉన్న సమయంలోనే ముంబయిలో భీకర ఉగ్రదాడులు జరిగాయి. ఈ దాడికి భద్రతా లోపాలే కారణమని భావించిన పాటిల్.. నైతిక బాధ్యతగా పదవి నుంచి దిగిపోయారు.

**2000: మమతా బెనర్జీ (రైల్వే మంత్రి)**

వరుస రైలు ప్రమాద ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ 2000 సంవత్సరంలో నాటి రైల్వే మంత్రి మమతా బెనర్జీ రాజీనామా సమర్పించారు. అయితే, ఆమె రాజీనామాను నాటి ప్రధాని వాజ్‌పేయీ తిరస్కరించారు.

**1999: నీతీశ్ కుమార్ (రైల్వే మంత్రి)**

వాజ్‌పేయీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో నీతీశ్ కుమార్ రైల్వే మంత్రిగా పనిచేశారు. 1999లో పశ్చిమ బెంగాల్‌లోని గైసల్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 290 మందికి పైగా మరణించారు. ఈ దుర్ఘటనకు బాధ్యత వహిస్తూ ఆయన రైల్వే మంత్రి పదవి నుంచి వైదొలిగారు.

1993: మాధవరావు సింధియా (పౌర విమానయాన శాఖ మంత్రి)

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక విమానం ప్రమాదానికి గురైన వెంటనే, ఆయన నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా లేఖను సమర్పించారు.

**1962: వీకే కృష్ణమేనన్ (రక్షణ మంత్రి)**

1962లో జరిగిన భారత్ - చైనా యుద్ధం జరిగింది. అనంతరం నైతిక బాధ్యత వహిస్తూ వీకే కృష్ణ మేనన్ తన పదవికి రాజీనామా చేశారు.

**1958: టి.టి. కృష్ణమాచారి (ఆర్థిక మంత్రి)**

దేశంలో ముంద్రా కుంభకోణం చోటుచేసుకున్న సమయంలో టి.టి కృష్ణమాచారి ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కోల్‌కతా చెందిన హరిదాస్ ముంద్రా అనే వ్యక్తి కంపెనీ షేర్లను కొనేందుకు ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్‌ఐసీ నిధులను దారిమళ్లించారు. రూ1.26కోట్లు పెట్టుబడులు పెట్టిన ఎల్‌ఐసీ నష్టం చవిచూసింది. దీనిపై అవినీతి ఆరోపణలు రావడంతో కృష్ణమాచారి ఆర్థిక మంత్రి పదవికి రాజీనామా చేశారు.

**1956: లాల్ బహదూర్ శాస్త్రి (రైల్వే మంత్రి):**

లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో తమిళనాడులోని అరియాలూర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 140 మందికి పైగా మరణించారు. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేశారు.

ఇదిలా ఉండగా.. మోదీ తొలి దఫా హయాంలోనే 2018లో నాటి విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా ఉన్న ఎంజే అక్బర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

## ఖరీఫ్-2024 పంటల బీమా నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం

మొదటిపేజీ తరువాయి

**నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ**

కేంద్రం నుంచి ఖరీఫ్-2024 పంటల బీమా నిధులు విడుదలైన వెంటనే అర్హత కలిగిన రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ సమస్యలను పరిష్కరిస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా పనిచేస్తోందన్నారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే బాధ్యత తీసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. భాజపా దాన్నే పాటిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పార్టీ విలువలను ప్రతిబింబిస్తుంది. ఇన్నేళ్లపాటు దేశసేవలో భాగమైనందుకు ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు" అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

# అధిక సంఖ్యలో రంగనాయకులు స్వామిని దర్శించుకున్న భక్తులు : ఈఓ పి.సైదయ్య





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, ఎత్తిపోతల, జూలై 25;**

తొలి ఏకాదశి పర్వదిన పండుగ సందర్భంగా శనివారం ఎత్తిపోతల లో కొలువుదీరిన దత్తాత్రేయ స్వామి, రంగనాయక స్వామి వార్లను దర్శించుకొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారని ఆలయ ఈఓ పి.సైదయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ కొలువై ఉన్న స్వామి వార్లను దర్శించుకొని అనంతరం వారి మొక్కుబడులు తీర్చుకున్నారని, వచ్చిన భక్తులకు ఆలయ సన్నిధిలో మొదట అల్పాహారంగా స్వాములకు ఇష్టమైన పాయసం, పులిహోర, గుగ్గిళ్ళు అందజేశారని, ఇక ఉదయం 11గం.ల నుంచే స్వామి వారి సన్నిధిలో వచ్చిన భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగిందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించారని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని సైదయ్య చెప్పారు.

# చేగుండపల్లిలో రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సు ప్రజలు, రైతులు సహకరించాలని కొవ్వాసు.జగదీశ్వరి పిలుపు



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 25,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, చేగుండపల్లి గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు గ్రామసభ అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, గ్రామస్థులకు రీ సర్వే ప్రాధాన్యతను వివరించి, భూ రికార్డుల ఖచ్చితత్వానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు, రైతులు రీ సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు, ఈ కార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ కంభంపాటి శ్రీను ఆధ్వర్యంలో జరిగింది. ర్యాలీ ద్వారా గ్రామంలో అవగాహన కల్పించారు, కార్యక్రమంలో విఆర్ఓ, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారులు రీ సర్వే ప్రక్రియపై సందేహాలకు సమాధానాలు ఇచ్చారు, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 3 లక్షల విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు భక్తులు ద్వారా రూ. 3,11,235/- సమకూరింది. శనివారం గణపవరం వాస్తవ్యులు నాగిరెడ్డి వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు రూ.1,09,000/- విరాళాన్ని మరొక భక్తుడు రాజమండ్రి వాస్తవ్యులు పడాల జితేంద్ర దంపతులు రూ. 1,01,119 /- విరాళాన్ని మరొక భక్తుడు జి కొత్తపల్లి వాస్తవ్యులు బిక్కిన లక్ష్మి నరసమ్మ దంపతులు రూ.1,01,116 ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు, ఏఈవో నటరాజు రావు, సూపర్నెంట్ జి. సుబ్రమణ్యం దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# మా బిడ్డను ఆదుకోండి..

## సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ సంజనా సింహా





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, జూలై 25;**

మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామ శివారు చంద్రకుంటతండా కు చెందిన మూఢావత్ లక్యా నాయక్, శారదా బాయి లకు శ్వేత అనే 16సం.ల వయసు గల పూర్తి అంగవైకల్యంతో పుట్టిన అమ్మాయి ఉంది. అధికారుల వైఫల్యమో ఏమోగానీ ఇప్పటి వరకు ఆ అమ్మాయి కి వికలాంగుల పెన్షన్ రాలేదు. శనివారం నర్సరావుపేట పట్టణంలోని కలెక్టర్ ఆఫీసులో జాయింట్ కలెక్టర్ సంజనా సింహా ను పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ తో కలిసి వెళ్లి అర్జీ ఇవ్వడం జరిగింది. పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం: రాళ్ళకుంట ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి నిధులు తెచ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి.



- ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసిన తర్వాత మొదలు పెట్టిన పీహెచ్సీ.



గతంలో నిలిచిపోయిన పిహెచ్సి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు రాళ్ళకుంట గ్రామ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. ద్వారకా తిరుమల మండలం రాళ్ళకుంట గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్యానికి గురై అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ఆయన ప్రత్యేక చొరవతో రూ. 22 లక్షల నిధులు మంజూరు చేయించారు.నిధులు మంజూరు కావడంతో భవన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. గతంలో పాలించిన వారి ఉదాసీనత కారణంగా ఈ వైద్యశాల భవనం మధ్యలోనే ఆగిపోయి, గ్రామస్తులకు వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే వెంకట రాజు తక్షణమే స్పందించి, పనులను పునఃప్రారంభింపజేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో పనిచేస్తున్న నిజమైన ప్రజా సేవకుడు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అని రాళ్ళకుంట గ్రామ ప్రజలు కొనియాడారు. తమ గ్రామ ప్రజల వైద్య అవసరాలను తీర్చడానికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, కూటమి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛమైన పరిశుభ్రత తోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యం.






- **స్వచ్ఛమైన పరిశుభ్రత తోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యం.**
- **పారిశుధ్యానికి ఆదర్శంగా నిలిచిన దుర్గేష్.**
- **ఎనిమిది సంవత్సరాలుగా పారిశుద్యనికి నిరంతర కృషి.**
- **స్వచ్ఛమైన ఆలయం వాతావరణం కోసం నిరంతర కృషి.**
- **భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.**
- **పరిశుభ్రతతోనే భక్తులుతో ప్రశంసలు పొందుతున్న పారిశుద్ధ్య కార్మికుడు దుర్గేష్.**

**కుందుర్పి జులై 25,జనసముద్రం న్యూస్ :**

మండల పరిధిలోని నిజవళ్ళి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఉదయం పారిశుధ్య కార్మికుడు దుర్గేష్ ఆలయ పరిసరాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దుతూ సేవాభావాన్ని చాటుకున్నారు.

ప్రతిరోజూ భక్తులు అధిక సంఖ్యలో వచ్చే ఆలయ ప్రాంగణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, ఆలయ ఆవరణను పూర్తిగా శుభ్రపరిచారు. ఆలయ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, ఎండిన ఆకులు, ఇతర చెత్తను సేకరించి ట్రైసైకిల్‌లో తరలించారు.

భక్తులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో దుర్గేష్ తన విధులను నిబద్ధతతో నిర్వర్తించారు. ఆలయ ప్రాంగణం, ప్రవేశ ద్వారం, నడక మార్గాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి అందరి ప్రశంసలు అందుకున్నారు.

ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ కవర్లు, నీటి సీసాలు, ఇతర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని ఆయన సూచించారు.

పరిశుభ్రమైన ఆలయం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంచుతుందని, స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని తెలిపారు.

స్థానికులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుడు దుర్గేష్ ప్రతిరోజూ ఎంతో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. వర్షాలు, ఎండలు అనే తేడా లేకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

గ్రామంలోని దేవాలయాలు, ప్రజా ప్రదేశాలు, వీధులు పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామస్తులు అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున ఆంజనేయ స్వామికి విశేష పూజలు జరిగాయి. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి పూల మాలలు వేసి దర్శించుకున్నారు. స్వామివారిని భక్తులు ప్రతి శనివారం రోజున ఆలయాన్ని సందర్శించి మా పిల్లలకు విద్యాబుద్ధులు, మా ఆయురారోగ్యాలతో మా కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని స్వామి వారి అనుగ్రహం పొందారు.

స్వచ్ఛమైన గ్రామం ఆరోగ్యవంతమైన గ్రామం అనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని గ్రామ పెద్దలు కోరారు. దుర్గేష్ వంటి పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# గుడివాడ గౌరీశంకరపురంలో "అమోఘం" శాఖాహార హోటల్ ప్రారంభంలి

- **పద్మశ్రీ మురళీమోహన్ చేతుల మీదుగా "అమోఘం" -**
- **హోటల్....ఎమ్మెల్యే రాము చేతుల మీదుగా డైనింగ్ ప్రారంభం**
- **ఎన్టీఆర్ గడ్డ గుడివాడకు రావడం సంతోషం: మురళీమోహన్**
- **"విందు" తర్వాత "అమోఘం" తో మరో సక్సెస్: మురళీమోహన్**
- **లాభం కంటే గుడివాడ పేరు నిలబడేలా హోటల్ నడపాలి: మురళీమోహన్**
- **"బెజవాడ బాబాయ్ లా గుడివాడ అమోఘం ఫేమస్ కావాలి: మురళీమోహన్**
- **గుడివాడలో శాఖాహార హోటల్ కొరత తీరింది:ఎమ్మెల్యే రాము**
- **గుడివాడ ప్రజలు అమోఘం హోటల్ ను ప్రోత్సహించాలి: పిన్నమనేని**











**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జులై.25.**

గుడివాడ గౌరీశంకరపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అమోఘం" శాఖాహార హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యుడు, పద్మశ్రీ మాగంటి మురళీమోహన్ హోటల్ ను ప్రారంభించగా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము డైనింగ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా హోటల్ ప్రత్యేకతలను నిర్వాహకులు మురళీమోహన్ కు వివరించారు. అనంతరం మురళీమోహన్, ఎమ్మెల్యే రాము, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ప్రారంభోత్సవానికి గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన గుడివాడకు రావడం తనకు ఎప్పుడూ సంతోషంగా ఉంటుందని తెలిపారు.

విందు రెస్టారెంట్ ద్వారా ఇప్పటికే ప్రజల మన్ననలు పొందిన యువతరం, తిరిగి అమోఘం పేరుతో శాఖాహార భోజన హోటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా శాఖాహార టిఫిన్ సెంటర్ ను గుడివాడ నడిబొడ్డున ఏర్పాటు చేశారని కొనియాడారు.

ఆహార పదార్థాలను ముందుగానే పరీక్షించి, ప్రజల సూచనలు, మంచి ఆలోచనలతో ఈ హోటల్ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. హోటల్ నిర్వాహకులు లాభం కంటే గుడివాడ పేరు నిలబడేలా అమోఘం హోటల్ ను నడపాలని సూచించారు. బెజవాడలో బాబాయ్ హోటల్ ఎంత ఫేమస్ అయిందో, గుడివాడలో అమోఘం కూడా అంతే ఫేమస్ కావాలని ఆకాంక్షించారు. "అమోఘం" అంటే అద్భుతం అనే అర్థం వస్తుందని, ఇటీవల వ్యాపార టైటిల్స్ కూడా చాలా ప్రత్యేకంగా ఉంటున్నాయని తెలిపారు. హైదరాబాద్ లో "అహో" హోటల్ కూడా శ్రీకృష్ణదేవరాయల సాహిత్యం నుంచి వచ్చిందని ఉదాహరణ ఇచ్చారు.

సిటీలో పెట్టే అవకాశం ఉన్నా గుడివాడపై ప్రేమతో స్థానికంగానే అనేక ప్రత్యేకతలతో హోటల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ రోజుల్లో ప్రజలు పది రూపాయలు ఎక్కువైనా సరే కల్తీ లేని ఆహారం తినాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తి నాణ్యతతో అమోఘం సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు.

మంచి ఆలోచనతో హోటల్ ఏర్పాటు చేసిన పంచపాండవుల లాంటి ఐదుగురు యువతరాన్ని అభినందిస్తున్నానని మురళీమోహన్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..

అమోఘం హోటల్ చాలా అమోఘంగా ప్రారంభమైందని అన్నారు. గుడివాడలో మంచి శాఖాహార హోటల్ లేదనే వెలితి ఎప్పటి నుంచో ఉండేదని తెలిపారు. ఇటీవల తాము వేసిన గౌరీశంకర్ పురం రోడ్డుకు మరింత అందం తెచ్చేలా, ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందించే అమోఘం హోటల్ ఏర్పాటు కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మంచి ఆలోచనలతో వచ్చే యువతరాన్ని తాను ఎప్పుడూ ప్రోత్సహిస్తానని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు.

మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావు మాట్లాడుతూ గుడివాడ గౌరీశంకర్ సెంటర్ సెంటర్లో ఐదుగురు మిత్రులు కలిసి అమోఘం హోటల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, వారిని గుడివాడ ప్రజలు ప్రోత్సహించాలని కోరారు. సుపరిచితులు మురళీమోహన్ చేత హోటల్ ప్రారంభం కావడం మంచి శకునమని అన్నారు. గుడివాడలో మంచి హోటల్ కొరత ఎప్పటి నుంచో ఉందని, అమోఘం హోటల్ తో ఆ కొరత తీరుతుందని మాజీ మంత్రి పిన్నమనేని ఆశాభావం వ్యక్తం చేశారు.

హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, ఐఎంఏ నాయకులు మాగంటి శ్రీనివాస్, అమోఘం హోటల్ పార్ట్నర్స్ తుమ్మల శ్రీనివాస్, అడుసుమిల్లి శ్రీనివాస్, కొత్తూరు ప్రదీప్, ఫణి రాఘవేంద్ర గుప్తా,పొట్లూరి ఉదయ్, గుడివాడ పట్టణ ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నేతలు, వ్యాపార వాణిజ్య సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# విద్యతోనే సర్వోతోముఖాబివృద్ది .






**కుందుర్పి , జూలై 25,జనసముద్రం న్యూస్ ;**

విద్యతోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని ఆదిశగా విద్యార్థులు తల్లిదండ్రుల ముందుకు పయనించాలని ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప పిలుపునిచ్చారు.శు క్రవారం మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మెగా పెటియం 4.0 కార్యక్రమంను ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మెన్ పద్మక్కమారుతి, వైస్ ఛైర్మెన్ హనుమంత రాయుడు, రామిరెడ్డి, చిరంజీవి, టిడిపి గ్రామ కన్వీనర్ ,ఈరన్న, ఓబులేశు, గెజ్జప్ప, కమిటీ మెంబర్లు మల్లి, ఫకృబీ, అంజమ్మ, నాగమణి, లక్ష్మీప్రసాద్, జయచంద్ర, ఈశ్వర్, మర్రిస్వామి, జానంపల్లి ,వీరాంజి, పూర్వ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు మహిళలు ముగ్గులు పోటీ, మ్యూజికల్ చైర్స్ పాల్గొని విజేతలకు బహుమతులు అందుకొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ, పరమేశ్వర్, శివప్రసాద్, అనసూయమ్మ, రేణుక, సుగుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో తుపాకులు చూపించి ఏటీఎం యంత్రాన్ని అపహరించిన దొంగల ముఠా





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 25 జూలై :-**
మదనపల్లెలోని సీటీఎం రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో శనివారం వేకువజామున ఓ దొంగల గ్యాంగ్ ఏటీఎం యంత్రాన్ని బొలెరో వాహనంలో ఎత్తుకెళ్లారు. స్థానికులు అడ్డు కోవడంతో తుపాకులతో బెదిరించి మరీ ఏటీఎం యంత్రాన్ని ఎత్తుకెళ్లడంతో తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. ఎస్బీఐ ఏటీఎం యంత్రంలో రూ. 13.5 లక్షల నగదు ఉంచినట్లు ఏటీఎంల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మురళీకృష్ణ శనివారం మీడియాకు అధికారికంగా వెల్లడించారు. నలుగురు సభ్యులున్న ఈ ముఠా దొంగతనం చేసిన ఏటీఎం యంత్రాన్ని బొలెరో వాహనంలో తీసుకుని వాల్మీకిపురం మీదుగా నిమ్మనపల్లె, కురపర్తి తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ ఉన్నట్లు సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి ప్రత్యేక బృందాలతో నిమనపల్లె రెడ్డివారి పల్లి, అగ్రహారం లలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.
నిమ్మనపల్లి మండలం అగ్రహారం సమీపంలో ఎటిఎం ను కట్టర్ సహాయంతో పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు మాత్రం తీసుకొని పరారైనట్లు తెలిసింది. ధ్వంసం అయినా ఏటీఎం విడిభాగాలను జిల్లా ఎస్పీ బృందం పరిశీలించి ఆనవాళ్లు సేకరించి డబ్బు తీసుకొని పరారైన ముఠా కోసం నలుదిక్కుల గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

# గంగులయ్య అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించన డా.ఎస్ ఎం డి సెఫి నాయక్



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జులై 25:.**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డా. ఎస్.ఎం.డి. షఫీ నాయక్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. రామాపురం మండలానికి చెందిన గంగులయ్య అనే వ్యక్తి ఈరోజు ఉదయం మరణించగా, ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడం, మరోవైపు అంత్యక్రియలకు సైతం డబ్బుల్లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన తెలుసుకొని . వెంటనే మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ మానవతా దృక్పథంతో స్వయంగా రామాపురం మండలానికి వెళ్లి, గంగులయ్య తమ్ముడి కుమారుడికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి చేదోడువాడోడుగా నిలిచారు
ఈ సందర్భంగా చైర్మన్ డా. ఎస్.ఎం.డి. షఫీ నాయక్ మాట్లాడుతూ.. మరణించిన గంగులయ్య గతంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ కార్యాలయంలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తించారని గుర్తుచేసుకున్నారు. సరిగ్గా ఏడాది క్రితమే ఆయన ఉద్యోగ విరమణ (రిటైర్మెంట్) పొందారని, దురదృష్టవశాత్తు ఆయనకు ప్రత్యక్షంగా కుటుంబ సభ్యులు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో తోడు నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చాటిచెబుతూ, వారి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతోనే తాను తక్షణమే స్పందించి సాయం అందించినట్లు ఆయన తెలిపారు.కష్టంలో ఉన్నవారికి కుల, మత, ప్రాంతీయ భేదాలు చూడకుండా సహాయం చేసే షఫీ నాయక్ ఈ గొప్ప నిర్ణయం పట్ల స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆయనను ఒక నిజమైన మానవతావాదిగా అభివర్ణిస్తున్నారు

# మాన్యువల్ స్కావెంజింగ్ కు స్వస్తి పలుకుతాం-మంత్రి నారాయణ



**- సఫాయి కార్మికులకు యంత్రాలే భరోసా**
**- రూ.2.10 కోట్ల రుణాలతో కొనుగోలు చేసిన ఆరు వాహనాలను ప్రారంభించిన మంత్రి**

**నెల్లూరు, జూలై 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు, సఫాయి కార్మికుల ఆర్థిక స్వావలంబన, పరిశుభ్రత వ్యవస్థ ఆధునీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో జాతీయ సఫాయి ఖర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ రుణాలతో కొనుగోలు చేసిన నాలుగు నాలా క్లీనింగ్ మిషన్లు, రెండు 12 టన్నుల ట్రిప్పర్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం నాలా క్లీనింగ్ ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో జాతీయ సఫాయి ఖర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా 22 మంది లబ్ధిదారులకు రూ.2.10 కోట్ల సబ్సిడీ రుణాలు అందించామని చెప్పారు. ఆ రుణాలతో రూ.1.10 కోట్ల విలువైన నాలుగు నాలా క్లీనింగ్ యంత్రాలు, రూ.1 కోటి విలువైన రెండు ట్రిప్పర్లు కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. ఈ వాహనాలను నెల్లూరు కార్పొరేషన్ అద్దెకు తీసుకోవడం వల్ల లబ్ధిదారులకు ప్రతి నెలా స్థిరమైన ఆదాయం లభిస్తుందని, ఇది సంక్షేమంతో పాటు శాశ్వత ఉపాధికి దోహదపడే కార్యక్రమమని పేర్కొన్నారు.సఫాయి కార్మికులు నగర ఆరోగ్యాన్ని కాపాడే పరిశుభ్రత యోధులని కొనియాడిన మంత్రి, గతంలో చేతులతో చేసిన
పనులను ఇప్పుడు యంత్రాల ద్వారా నిర్వహించడం వల్ల వారి భద్రత, ఆరోగ్యం, గౌరవం పెరుగుతాయని అన్నారు. మాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిగా అంతమై సాంకేతికత ఆధారిత పరిశుభ్రత వ్యవస్థ అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెత్త సేకరణ కోసం రాష్ట్రవ్యాప్తంగా రెండు వేల ఎలక్ట్రిక్ ఆటోలను మంజూరు చేశారని, వాటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కోసం కేంద్రం మంజూరు చేసిన రూ.3 వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం వినియోగించలేదని విమర్శించారు. పరిశుభ్రమైన నెల్లూరు నిర్మాణంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
అనంతరం మంత్రి బీవీఎస్ పాఠశాలలో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలోని 8, 9 డివిజన్లలో రోడ్లు, కాలువల నిర్మాణ పనులను తనిఖీ చేసి నాణ్యతపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పర్యటనలో ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగిన మంత్రి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి స్థానిక బజ్జీల బండి వద్ద సామాన్యుడిలా బజ్జీలు తిని అందరినీ ఆకట్టుకున్నారు.
డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, పేదల సంక్షేమానికి మంత్రి నారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం రూ.6 కోట్లతో 10 వేల సైకిళ్లు కొనుగోలు చేశారని, తొలి విడతగా ఈ నెల 27న 7 వేల సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, అసిస్టెంట్ కమిషనర్ రేష్మా, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, టీడీపీ నాయకులు కిన్నెర సాగర్, బాలాజీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత..!

**జనసముద్రంన్యూస్,కారంపూడి, పల్నాడు జిల్లా, జూలై 25;**
ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పీఎం శ్రీ పథకం ద్వారా రూ.69 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ గదుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన గదులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల అవరణలో మొక్కలు నాటి, భవిత కేంద్రం ద్వారా దివ్యాంగులకు అందించే ట్రై సైకిళ్లు, ఇతర పరికాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ పాఠశాలల్లో మౌలిక వసతులకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం ఆర్థిక ఇబ్బందులతో బడికి దూరమవుతున్న బిడ్డలను బడి వైపు అడుగులు వేసేందుకు దోహదం చేస్తోందని వివరించారు. ఇద్దరు బిడ్డల చదువుకు డబ్బులు ఇస్తానని చెప్పి.., ఒక బిడ్డకు మాత్రమే



ఇచ్చి, జగన్ రెడ్డి మోసం చేస్తే.. చదువు విలువ,ప్రాధాన్యత తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంత మందికి తల్లికి వందనం నగదు జమ చేస్తున్నారని వెల్లడించారు. మాట ఇస్తే.., ఆ మాటపై నిలబడి ప్రజలకు మంచి చేయడం చంద్రబాబు నిజాయితీకి నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంఈవో రవికుమార్, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివశశి రెడ్డి, సాగునీటి పంపిణీ సంఘాల చైర్మన్ పంగులూరు అంజయ్య, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మునుగోటి సత్యం, ఉన్న లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బొమ్మిన శేషగిరిరావు,బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 25**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ శనివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు . ప్రదక్షిణలు అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు.ఈవో వి. త్రినాథరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. వీరితోపాటు ఆలయ అధికారులు, డి ఈవో యర్రం శెట్టి .భద్రాజి,



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివి .భాస్కర్,ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు ,సూపర్నెంట్ జి సుబ్రమణ్యం, ప్రధాన అర్చకులు పి. వి .ఎస్. ఎస్. ఆర్ .జె. ఆచార్యులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతురావు, కంపసాటి రామకృష్ణ , కాకి సురేష్ కుమార్, మాజీ జడ్పిటిసి మొగతడకల లక్ష్మీ రమణి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉత్తమ సేవలు అందించడమే ధ్యేయం..

## ద్వారకాతిరుమలలో కమిషనర్ రామచంద్ర మోహన్ క్షేత్రస్థాయి పరిశీలన.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 25**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
భక్తులకు మెరుగైన, ఉత్తమ సేవలు అందించడమే ధ్యేయంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న వసతి సదుపాయాలను ఆయన పరిశీలించారు.ఆలయ పర్యటనలో భాగంగా క్యూ కాంప్లెక్స్, మాధవ కళ్యాణ మండపం, శ్రీ ధర్మ అప్పారావు నిలయం, 120 గదుల సత్రం, శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపంతో పాటు మాడవీధులను సందర్శించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలలోనూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంగ్ర.త్రినాథరావు, డిఈవో యర్రం శెట్టి భద్రాజి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివి భాస్కర్ ,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతురావు, కంపసాటి రామకృష్ణ, కాకి సురేష్ కుమార్ , ప్రధాన అర్చకులు పీ.వి. ఎస్. ఎస్ .ఆర్ .జె. ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 15 వేల రూపాయలు మంజూరు చేయించాలని..

## పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ కు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**నర్సరావుపేట, జూలై 25;**
శనివారం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని జిల్లా కలెక్టర్ పీజిఆర్ఎస్ కార్యాలయం నందు జరిగిన దివ్యాంగుల మరియు ఎస్సీ ఎస్టీల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామం చంద్ర కుంట తండా ఎస్టి సుగాలి కులానికి చెందిన మూఢావత్ లక్యా నాయక్, శారదా బాయి ల కుమార్తై వయసు 16 సంవత్సరాలు గల అమ్మాయి, రెండు చేతులు, కాళ్లు, శరీరంలోని ఏ అవయవాలు పనిచేయని మూడవత్ శ్వేతాకు 15 వేల రూపాయలు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ శ్వేత తల్లిదండ్రులతో కలిసి పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహాకు 25.7.2026 శనివారం అర్జీ అందజేశారు. ఆమె వికలాంగురాలైన శ్వేతాను చూసి చలించిపోయి ఈ సమస్యపై



**- కలెక్టర్ కు అర్జీ అందజేస్తున్న ప్రసాద్, శ్వేత తల్లిదండ్రులు**

సానుకూలంగా స్పందించి, త్వరలో శ్వేతకు 15,000 రూపాయలు పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తానని ఆమె తెలియజేశారని ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు శ్వేత తల్లిదండ్రులు, ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రం లూటీ..!



**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూలై 25;**
జగన్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన ఒక్క అవకాశంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు లూటీకి గురైయ్యాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం మండల పరిధిలోని వేపకంపల్లి గ్రామంలో వేపకంపల్లి, చినకొదమగండ్ల గ్రామాల రైతులకు కూటమి ప్రభుత్వం అందజేసే రాజ ముద్రతో ముంద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దాదాపు 1500 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసి, మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుల భూములకు భద్రత లేదని, సర్వేరాళ్లపై, పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకుని, బ్యాంకుల్లో తాకట్టుపెట్టి దోచుకోవాలని చూశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వేను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఇంచార్జ్ ఆర్ఐ వేముల శ్రీనివాసరావు, వీఆర్వో వింజమూరి కోటేశ్వరరావు, సర్వేయర్ సాల్మాన్ రాజు, సాగునీటి పంపిణీ కమిటి చైర్మన్ పంగులూరు అంజయ్య, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మునుగోటి సత్యం, ఉన్నం లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కోటేశ్వరరావు, బొమ్మిన శేషగిరిరావు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ సంతాప సభకు తరలిరావాలి

# కాపు సంఘ నేతలు పిలుపు

**మొగల్తూరు జూలై 25 జనసముద్రం ప్రతినిధి**

ఆంధ్ర ప్రదేశ్ కాపు ఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు ఆదివారం భీమవరంలో నిర్వహించే సంతాప సభకు ముద్రగడ అభిమానులు, కాపు సోదరులు తరలిరావాలని మొగల్తూరు కాపు సంఘ నాయకులు ముక్కు పుల్లయ్య నాయుడు, మెండు రాజేష్, దేశంశెట్టి శ్రీనివాస్, లక్కు బాలాజీ కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాపు కార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు నివాసం నుండి ఆదివారం భారీ ర్యాలీ ఏర్పాటు చేశారన్నారని తెలిపారు.

# ఈ నెల 27న 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారం..!

# తండ్రి బాటలో తనయుడు గౌతమ్ రెడ్డి..!





**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 25;**

కూటమి ప్రభుత్వంలో జరిగిన మంచి, చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపు మేరకు ఈ నెల 27 అనగా సోమవారం నుంచి నియోజకవర్గంలో 'ఇంటింటికీ తెలుగుదేశం- ప్రతి ఇంటికీ జూలకంటి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఉదయం 11 గంటలకు కారంపూడి మండలం చినగార్లపాడు గ్రామం నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రచార కార్యక్రమానికి ముందు పేటసన్నెగండ్ల అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింట ప్రచారానికి శ్రీకారం చుడతారని పేర్కొంది. కావున కూటమి పార్టీల శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి, ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి ప్రచారం చేయడంలో భాగస్వాములు కావాలని కోరింది.

తండ్రి బాటలో తనయుడు గౌతమ్ ..!

ఈ నెల 27 నుంచే ప్రారంభమయ్యే 'ఇంటింటికీ తెలుగుదేశం - ప్రతి ఇంటికీ జూలకంటి' ప్రచార కార్యక్రమాన్ని మరోవైపు మాచర్ల రూరల్ మండలం నుంచి ఎమ్మెల్యే జూలకంటి తనయులు, యువ నాయకులు గౌతమ్ ప్రారంభిస్తారు. విజయపూరి సౌత్ నుంచి ప్రారంభించే ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ శ్రేణులు తరలిరావాలని కార్యాలయం కోరింది.

# ఎత్తిపోతలలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు ..

# స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 25**

విజయపురిసౌత్: ఎత్తిపోతలలోని దత్తాత్రేయస్వామి, రంగనాథస్వామి దేవాలయాలలో తొలి ఏకాదశి వేడుకలు శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీ పాదు సుబ్రమణ్య శర్మ,రంగా చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎత్తిపోతలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.ఆలయ ధర్మకర్త నరసింహారావు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం 10 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎత్తిపోతలలోని వేడుకల్లోటీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాచర్ల రూరల్ సిఐ వేణు పర్యవేక్షణ లో విజయపురిసౌత్ ఎస్ ఐ అశోక్ ఆధ్వర్యంలో 65 మంది పోలీస్ బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రేషన్ దుకాణాల్లో విలేజ్ మాల్స్

# కొత్త రూపు సంతరించుకోనున్న రేషన్ షాపులు

**మొగల్తూరు జూలై 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ప్రభుత్వ ఆదేశాలతో రేషన్ దుకాణాల్లో విలేజ్ మాల్స్ ఏర్పాటు చేసి తక్కువ ధరలకు నిత్యావసరాలు డీలర్లు అందించాలని తహసీల్దార్ అహ్మద్ ఫరూక్ సూచించారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సూచించిన మేరకు 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు సకాలంలో డోర్ డెలివరి నిర్వహించాలన్నారు. సకాలంలో తమకు నరసాపురం గిడ్డంగి నుండి బియ్యం, పంచదార రావడం లేదని ఫలితంగా డోర్ డెలివరికి అవరోధం కలుగుతుందని, బియ్యం గోడౌన్లో తూకం వేయకుండా బియ్యం లిఫ్ట్ చేస్తుండటంతో తరుగులు వచ్చి తీవ్రంగా నష్టపోతున్నామని డీలర్లు తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళారు. డీలర్ల తెలిపిన



సమస్యలపై జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి ఇబ్బందులు పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈసమావేశంలో డిటి దువ్వూరి సుగుణ సంధ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన చిన్న వెంకన్న క్షేత్రం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు , తొలి ఏకాదశి కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు. స్థానికులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ,సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు, అందజేశారు.నిత్య అన్నదాన పథకంలో వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 124 జంటలు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాల పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం-మంత్రి నారాయణ







**నెల్లూరు: జులై 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని డీఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీట్ 4.0 లో

ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఆత్మీయంగా మాట్లాడి పిల్లల చదువు, భవిష్యత్తు లక్ష్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.హైస్కూల్ ని అద్భుతంగా నిర్మించిన డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.కంపెనీ ప్రతినిధి నాగరాజును సన్మానించిచారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2024 ఎన్నికల సమయంలో వీఆర్ పాఠశాల అభివృద్ధికి ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే నిలబెట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో పునర్నిర్మించామని చెప్పారు. వీఆర్ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 15 ప్రభుత్వ పాఠశాలలను దాతల సహకారంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్తలతో పాటు ఉన్నతస్థాయిలో ఉన్న తన స్నేహితులు ముందుకు వచ్చారని తెలిపారు.పిల్లల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించిన మంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. పేరెంట్-టీచర్స్ మీటింగ్ ఉద్దేశం విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలను తల్లిదండ్రుల ద్వారా తెలుసుకుని వాటికి అనుగుణంగా ప్రోత్సహించడమేనని వివరించారు. ప్రతి పాఠశాలలో తరగతి గదులతో పాటు విద్యార్థుల ప్రతిభ ,వికాసానికి అవసరమైన 18 రకాల ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చదువుతో పాటు సంగీతం, క్రీడలు తదితర రంగాల్లో విద్యార్థులకు ఆసక్తి ఉన్న వాటిలో శిక్షణ అందిస్తామని చెప్పారు.తన విద్యార్థి దశను గుర్తు చేసుకున్న మంత్రి, తాను పదో తరగతిలో ఒకసారి విఫలమైనప్పటికీ పట్టుదలతో చదివి తర్వాత ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై, ఎస్వీ యూనివర్సిటీలో ప్రథమ స్థానం సాధించానని తెలిపారు.బాల్యంలో తన గురువు

నారాయణమ్మూర్తి మాస్టారు వేసిన బలమైన పునాది తన జీవితాన్ని మార్చిందన్నారు. తాను చదివిన పాఠశాలలోనే పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, తల్లిదండ్రులు పెద్దగా చదువుకోకపోయినా విద్యపై ఆసక్తి, కృషితో ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పారు.నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగినందుకు గర్వంగా ఉందన్న మంత్రి, నారాయణ విద్యాసంస్థల్లో దేశవ్యాప్తంగా 6 లక్షల మంది విద్యాభ్యాసం చేయగా, 60 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నారాయణ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచితంగా ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందజేస్తామని ప్రకటించారు.తాను విఆర్సీ లో చదివే రోజుల్లో పేదరికం కారణంగా స్కూల్ కి నడిచి వెళ్ళేవాడినని,చాలా కష్టాలు పడ్డానని చెప్పారు.అలాంటి కష్టం ఉండకూడదనే 6 కోట్ల రూపాయల సొంత నిధులతో 10 వేల సైకిళ్లు కొనుగోలు చేశామని,ఈ నెల 27న తొలివిడతలో 7 వేల సైకిళ్లను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయనున్నామని తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు కనీస వసతులు లేక ఎదుర్కొన్న ఇబ్బందులు నేటి పిల్లలు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.ఫెయిల్

అయ్యారనో,మార్కులు తక్కువ వచ్చాయనో పిల్లలను తల్లితండ్రులు మందలించటం

సరికాదన్నారు.సరైన ప్రోత్సాహం గైడెన్స్ ఇచ్చి మార్పు తీసుకు రావాలని సూచించారు.తానే ఏ దేశానికి వెళ్లినా నారాయణ విద్యార్థులు

తారసపడతారని వాళ్లని చూస్తే చాలా సంతోషం వేస్తుందన్నారు.ఒక ఉపాధ్యాయుడికి అంతకు మించిన ఆనందం ఉండదన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,డిఈఓ బాలాజీ రావు,ఎంఈఓ తిరుపాల్,ప్రిన్సిపాల్ పద్మావతి,డివిజన్ టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్,బీజేపీ నేత మిడతల రమేష్,టీచర్స్,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహావిష్ణువుకు అద్భుతమైన రోజే తొలి ఏకాదశి..

**-అధ్యాత్మిక సాదనకు అనువైన సమయం.**
**-నేడే తొలి పర్వదినం, నేటి నుంచి పండుగ సీజన్ ప్రారంభం.**
**-మార్పుకు స్థితి కారకుడు, స్థితి ప్రజ్ఞుడు.**
**-మహాను భవుడు ఆయన.**
**-దక్షిణాయణంలో వచ్చేదే తొలి పండుగ.**





**కుందుర్పి జూలై,25,జనసముద్రం న్యూస్ ;.**

ఆషాడ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశి అంటారు. మహా విష్ణు యోగ నిద్రలోకి వెళ్ళితే పవిత్ర దినం. ఈరోజు నుంచి చాతుర్మాస్య వ్రతములు ప్రారంభమవుతాయి. ఉపవాసం విశేష పూజలు చేయడం వల్ల మంచి ఆరోగ్యం, ఐశ్వర్యం , పాప కృయం కలుగుతాయి. శ్రీ మహావిష్ణువుకు అద్భుతమైన రోజే తొలి ఏకాదశి. దక్షణాయంలో వచ్చేది తొలి ఏకాదశి పర్వదినం. ఇప్పటినుంచి పండుగలు సీజన్ ఈ ఏడాదిలో నుంచి ప్రారంభం అవుతాయి. శ్రీ మహావిష్ణువు 4 నెలల పాటు యోగ నిద్రలోకి వెళ్లిన రోజే తొలి ఏకాదశి అని అర్థం.తిరిగి ఆయన ఆషాఢమాసం ముగిసాక కార్తిక మాసంలో ఉత్తరాయణం లోకి మహా విష్ణువు దక్షిణయనంలో నుంచి యోగనిద్ర నుంచి మేల్కొని సంచరిస్తాడు. ఆ స్వామి వారిని ఆలయంలో కానీ ,ఇంటిలో కానీ భక్తులు జనులు విష్ణు లేదా నారాయణుకి చిత్రపటానికి తులసి దళాలతో సమర్పించి ,పంచామృతం చేసి ఓం నమో నారాయణ అని మంత్రాన్ని 108 సార్లు జపించండి. అలా చేసినచో మీకు మంచి జరుగుతుందన్నది భక్తుల విశ్వాసంకలదు. ఇంటిలో అయితే భక్తులు అయితే ఏడు వెండి గిన్నెలో తూర్పు, ఉత్తర దిశన ధీపారధన వెలిగించి, ఇంటిలో అయితే ఐదు ప్రదక్షిణాలు,గుడిలో అయితే ఐరవై ఏడు ప్రదక్షిణలు చేయాలి చేసినచో చాలా మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయని వేద పండితులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఆరోగ్యం సరి లేనివారు ఈ పుణ్య పవిత్రమైన దినం రోజు ఉపవాసం ఎవరైతే ఉంటారో అలాంటి వారికి మంచి జరిగేలా ఆరోగ్యం మెరుగు పడుతుందిని స్వామి అనుగ్రహం లభిస్తుంది. మహావిష్ణుమూర్తి స్థితికారకుడు. ఆలయంలో కొలువు దీరిన ఆ స్వామి వారు స్థితి ప్రజ్ఞుడు కాగా భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిస్టితో ఎవరైతే పూజిస్తారో అలాంటి వారికి స్థితిలో కచ్చితంగా మార్పు వస్తుంది. దేవాలయాల్లో కానీ ఇంటిలో కానీ స్వామి వారిని శనివారం పూజించి, విష్ణు సహస్ర నామ స్తోత్రాన్ని చదివేల పఠనం చేయండి. మీకు మంచి విశేష ఫలితాలు లభిస్తాయి. తద్వారా ఈ దినం మానవసేవే మాధవ సేవగా భావించి నీకు తోచినంత పేదలకు ఈ దినం దాన ధర్మాలును చేసినచో చాలా మంచి జరుగుతుందని వేద పండితులు చెబుతున్నారు. హిందూ సంప్రదాయాలు ఏకాదశి ప్రాముఖ్యత. హిందూ పంచాంగం ప్రకారం ఏడాదిలో మొత్తం 24 ఏకాదశిలు వస్తాయి. అయితే ఆషాడ శుక్ల ఏకాదశి ప్రత్యేక స్థానం ఉంది.ఈ దినం నుంచి మహా విష్ణువు క్షీరసాగరంలో ఆదిశేషుడు పైన యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణ కథలు చెప్తున్నాయి. దీన్ని చతుర్మాసం ప్రారంభంగా భావిస్తారు. నాలుగు నెలలు భక్తులు ప్రత్యేక పూజలు వ్రతాలు నియమాలను పాటిస్తారు. వివాహాలు గృహ ప్రవేశాలు ఇంటి శుభకార్యాలు కూడా చాలా చోట్ల ఈ కాలంలో నిర్వహిస్తారు. ఆధ్యాత్మిక సాధన అత్యంత అనుకూల సమయంగా ఈ చాతుర్మాసాన్ని భావిస్తారు. ఈ తొలి ఏకాదశి పర్వదినంను భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో జరుపుకోవడం విశేషంగా చెప్పవచ్చు.

# కూటమి ప్రభుత్వం 2ఏళ్ల పాలనా పై అధికారులతో సమీక్షా సమావేశం.

# ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్,




**నెల్లూరు, జులై 25, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్య లను పరిష్కారమార్గం చూపడమే కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యం మని ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్ స్పష్టంచేశారు.ఆయన శనివారం గూడూరు పట్టణం నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం (గా4)నందు గూడూరు. చిల్లకూరు.కోట. మండలాల వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియుటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కుమార్మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 2 సంవత్సరాలలో గూడూరు నియోజకవర్గం నందు జరిగిన అభివృద్ధి పై సమావేశం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పాశిం. తెలిపారు.ఈ నెల 27 తేదీ నుండి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి తెలిపే కార్యక్రమం ఉన్నదని ఎమ్మెల్యే, పాశిం అన్నారు.అధికారులను శాఖ ల వారీగా 2 సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని తెలుసుకుని ప్రజలనుండి వచ్చిన అర్జీల పరిష్కారించడంలో వారికి వచ్చిన ర్యాకింగ్ లను తెలిపారు.తక్కువ ర్యాంక్ వచ్చిన శాఖ అధికారు లు మెరుగైన స్థితికి రావాలని ఆయన కోరారు. అలాగే మెరుగ్గా పనిచేస్తున్న శాఖ ల అధికారులకు వారికి శుభాకాంక్షలు తెలిపి ఇంకా మెరుగ్గా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. అధికారులను కోరుతున్న ఏదైనా సమస్యతో వచ్చిన అర్జీదారులను కూర్చోబెట్టి పరిష్కారించిసమాధానాలు ఇవ్వండని సమస్య పరిష్కారం అయ్యే వాటికి అవుతుందని కానీ వాటిని పరిష్కరించలేమని తెలపండని అంతే గాని మీ కార్యాలయాల చుట్టూ ప్రజలను రోజులు, వరాలు. నెలలు.తిప్పుకునే విధముగా చేయొద్దని కోరుతున్న అని అధికారులకుసూచించారు. అనంతరం కూటమి ప్రభుత్వం లో చదువు కున్న దివ్యాశీ గులకు త్రీ వీలర్ వెహికల్ ను నియోజకవర్గం లోని దాదాపు 10 మంది అర్హులై న లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు. గూడూరు ఆర్డీఓ. రెవిన్యూ. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు..

## వైభవంగా జగన్నాథస్వామి రథోత్సవం.



కల్కివతారములో జగన్నాథ స్వామి.



రథాన్ని లాగుతున్న భక్తులు.

- కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథస్వామి.
- ముగిసిన జగన్నాథ స్వామి రథయాత్ర.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 25**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం శ్రీవేంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథస్వామి ఆలయంలో రథయాత్ర ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం స్వామివారు పదొవ రోజు భక్తులకు కల్కివతారంలో దర్శనమిచ్చి భక్తుల నీరాజనాలు అందుకున్నారు. ఉదయం మహిళ భక్తులు స్వామివారికి ఎంతో ఘనంగా సారే సమర్పించారు.సాయంత్రం ఆలయ అర్చకులు సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథస్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించారు. నీరాజనాలు సమర్పించి ఆలయం నుండి ప్రారంభమైన రథోత్సవం, తిమ్మాపురంలోని ప్రధాన పురవీధుల గుండా కోలాహలంగా సాగింది. భక్తుల కోలాటం, భజనలు, "జయ జయ జగన్నాథ"



విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న స్వామి వారి రథం.

నామస్మరణలతో మార్మోగి ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రథాన్ని లాగుతూ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## టిడిపి వీర అభిమాని రామాంజనేయులు కన్నుమూత.



**కుందుర్పి, జూలై, 25, జనసముద్రం న్యూస్ :**

కుందుర్పి మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు గొల్లపల్లి రామాంజనేయులు (58) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

గొల్లపల్లి రామాంజనేయులు టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, అనంతరం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. గ్రామ ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలోనూ, కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ ఆయన ముందుండేవారని నాయకులు గుర్తు చేసుకున్నారు.

ఆయన మృతి పార్టీకి తీరని లోటని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. రామాంజనేయులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఆయన అంత్యక్రియలు ఆదివారం కుందుర్పిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అంత్యక్రియలకు కళ్యాణదుర్గం టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రామాంజనేయులకు తుది వీడ్కోలు పలకాలని కుందుర్పి మండల టీడీపీ అధ్యక్షుడు, టిడిపి కార్యకర్తలు , జి. ధనుంజయ విజ్ఞప్తి చేశారు.

## నేడు, 26-07-2026,నల్ల మేకల సుబ్బమ్మ జ్ఞాపకార్థం భారీ అన్నదానం

## కార్యనిర్వాహకులు, వీర రాఘవులు నాయుడు

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జులై 26 రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ చిన్న ఓరంపాడు, దిగువపల్లె నివాసులు కీర్తిశేషులు నల్ల మేకల సుబ్బమ్మ జ్ఞాపకార్థం గొప్ప దయాదాతృ హృదయం కలిగిన కాపేర్ల వీర రాఘవులు నాయుడు ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు ప్రత్యేకమైన అద్భుత ఆదివారం స్పెషల్ అన్నదానం జరిపిస్తున్నట్లు మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ జాన్ ఆశ్రమం డైరెక్టర్ లోకేష్ బాబు ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు ఆ దారిన వెళ్లే బాటసారులు చిరు వ్యాపారులు ఆకలి తీర్చుకుని గొప్ప అవకాశాన్ని ఆశ్రమం బృందం ప్రత్యేకంగా కల్పిస్తున్నారు.



నల్లమేకల సుబ్బమ్మ

## అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేసిన దస్తావేజు లేఖర్లు



**మొగల్తూరు జూలై 25 జనసముద్రం ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజులేఖర్లు చేపట్టిన కార్యక్రమం శనివారం 6 వ రోజు కూడా కొనసాగింది. లేఖర్లు చొక్కాలు విప్పుకొని అర్ధనగ్న వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కొల్లాటి వెంకటేశ్వరరావు, సంఘ కార్యదర్శి శ్రీలబోయిన సత్యనారాయణలు మాట్లాడుతూ, జీవో 396 అమలుతో దస్తావేజు లేఖర్లు ఉపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధానాలను ప్రభుత్వం పునఃసమీక్షించి, జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు సంఘం సభ్యులు ఆదూరి సత్యనారాయణ, బొక్క గంగాధర్ రావు, పి జయసుధ, చిట్టిబొమ్మ శైలజ, పట్టపురాము, కడలి త్రిమూర్తులు,బొక్క ఏడుకొండలు, రవి , గుండు నాగేంద్ర, ముక్కు రాజబాబు, కడలి చంద్రశేఖర్, తిరుమనీ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1.5కోట్ల విలువైన 78ఎర్రచందనందుంగలు స్వాధీనం..!!

- ఇద్దరు అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లుతో పాటు ముగ్గురు అరెస్టు..!!
- ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టడం కోసం టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్...!!
- శేషాచలం అడవుల్లోని విలువైన ఎర్రచందనం దొంగలను కర్ణాటక, హర్యానా, వెస్ట్ బెంగాల్ తదితర రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ - నెట్‌వర్క్ ను ఛేదించిన టాస్క్ ఫోర్స్..!!
- అరెస్టు అయిన వారిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు..!!
- గృహోపకరణాల రవాణా ముసుగులో ఎర్రచందనం స్మగ్లింగ్..!!
- బొలెరో (కంటినర్) వాహనం స్వాధీనం..!!
- ఎర్రచందనం అక్రమ రవాణా ని అరికట్టడం కోసం ముమ్ముందు మరింత కఠిన చర్యలు...!! తప్పు చేసిన వారిని ఎవరిని ఉపేక్షించేది లేదు...!!
- ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించిన టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ యల్. సుబ్బరాయుడు ఐ.పి.యస్..!!













**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 25**
**జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం (ఆర్ఎస్ ఏ ఎస్ టి ఎఫ్) హెడ్ ఎస్పీ.. ఎల్.సుబ్బారాయుడు, ఐపీఎస్ వారి మార్గదర్శకత్వంలో, ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్... ఎస్ పి.. పి శ్రీనివాస్ ఐపీఎస్ మరియు ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్ అడిషనల్ ఎస్ పి జె కులశేఖర్ గారి ఆధ్వర్యం లో శేషాచల అడవులలో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం తో పాటు, ఎర్ర చందనం కేసు లలో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.... 25/7/26 తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ మరియు స్టేట్ ఇంటలిజెన్స్ బృందం అటవీ సిబ్బంది కి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో కడప జిల్లా, అవదూత కాశినాయన మండలం లోని జ్యోతి గుడి వరికుంట వరికుంట్ల గ్రామము సమీపమున వాహనములు తనిఖీ చేస్తూ ఉండగా బొలెరో మ్యాక్స్ ట్రక్ (కంటైనర్) వాహనము లో ఇంటి సామాన్లు తరలించే ముసుగులో ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ ఉండిన హర్యానా రాష్ట్రానికి చెందిన సన్నీ మరియు రమేశ్ అను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి నుండి సుమారు 1.5 కోట్ల రూపాయల విలువ గల ఒక బోలోరో మ్యాక్సీ వాహనం తో సహా 78 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడం జరిగింది... విచారణలో భాగంగా జ్యోతి ఫారెస్ట్ బీట్ లో పని చేస్తున్న ఎఫ్ బి ఓ మల్లికార్జునుడు ఈ ఎర్ర చందనం అక్రమ రవాణా లో ప్రధాన ఎర్ర చందనం స్మగ్లర్లకు సహకరిస్తునట్లు గుర్తించి సదరు ఎఫ్ బి ఓ మల్లికార్జునుడు ను అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఈ స్మగ్లింగ్ కార్యకలాపాల ద్వారా లో బెంగళూరు, హర్యానా, కలకత్తా లోని కొంత మంది ప్రధాన సూత్రధారుల పాత్ర ని గుర్తించడం జరిగింది, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి త్వరలో వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఎర్ర చందనం దుంగలు మరియు వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసి, తద్వారా వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ని అరెస్ట్ చేయడం లో కీలక పాత్ర పోషించిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడమైనది.

**అరెస్ట్ కాబడిన ముద్దాయిలు:-**

1.సన్నీ,వయస్సు: 28 సం., తండ్రి: నరేష్ కుమార్, మట దర్వాజా స్ట్రీట్, రోహతక్ టౌన్ మరియు జిల్లా హర్యానా రాష్ట్రం.

2.రమేష్, వయస్సు: 33 సం., తండ్రి మంగల్, బలాబ్ 112, గడ్డి పోస్ట్, రోహతక్ టౌన్ మరియు జిల్లా హర్యానా రాష్ట్రం

3.మల్లికార్జునుడు, వయసు 54 సం,, తండ్రి రాముడు, వృత్తి: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, జ్యోతి ఫారెస్ట్ బీట్ ఏరియా...

## రూ1.60 కోట్లతో నల్లగొండబొయ్యుఉట్ట రహదారికి శంకుస్థాపన

## మారు మూల గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: గిడ్డి ఈశ్వరి

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూలై 25**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నల్లగొండ గ్రామపంచాయతీ పరిధిలోని నల్లగొండబొయ్యుఉట్ట గ్రామాల మధ్య రూ.1.60 కోట్ల వ్యయంతో పీఎం జన్మన్ నిధుల ద్వారా నిర్మించనున్న రహదారికి శనివారం పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శంకుస్థాపన చేశారు. సుమారు కిలోమీటరున్నర మేర నిర్మించనున్న ఈ రహదారి పూర్తయితే స్థానిక గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.

ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న



ప్రాంతాలకు నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజల రాకపోకలను సులభతరం చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబంలోని పిల్లలకు 'తల్లి వందనం' పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, సీనియర్ నాయకురాలు బొర్రా విజయరాణి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వీర సత్యనారాయణ (దొరబాబు), కోఆపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ, మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇన్‌చార్జి బోనంగి సత్యవతి, బీజేపీ కోఆపరేటివ్ డైరెక్టర్ రిమల చంద్రరావు, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి, తోకల దేవి, కె. వరలక్ష్మి, సీపీఐ పార్టీ ఎంపీటీసీ ఇరువాడ సత్యవాణి, ఐటీడీపీ నాయకుడు జోగేంద్ర, కో-క్లస్టర్ ఇన్‌చార్జిలు కీర్తికుమార్, పాడి వెంకటేష్, యూనిట్ ఇన్‌చార్జి లోతా సింహాచలం, పల్లి కృష్ణంనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లి అప్పారావు, కార్యదర్శి పొట్టిక సింహాచలం, బూత్ కన్వీనర్ పాంగి భీమరాజు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కొయ్యూరులో మానవతా దృక్పథం మరిచారు..

## గర్భిణి తొలగింపుపై చంద్రబాబు, లోకేశ్ లకు బాధితురాలి ఫిర్యాదు.

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూలై 25**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీలో ఉపాధి హామీ సిబ్బంది తొలగింపు వ్యవహారం కలకలం రేపుతోంది. వర్గ రాజకీయాల కక్షసాధింపులో భాగంగానే తమ ఉద్యోగాలు తీసేశారంటూ బాధితురాలు రంపచోడవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లను కలిసి ఫిర్యాదు చేశారు.జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి కనుసన్నల్లోనే ఈ కక్షసాధింపు చర్యలు జరిగినట్లు బాధితులు తెలిపారు. లోవదేవికి వీఆర్పీ ఉద్యోగం వస్తే విధుల్లోకి తీసుకోవద్దని గిడ్డి ఈశ్వరి స్వయంగా ఏపీవోకు ఆదేశాలు జారీ చేశారని వారు ఆరోపించారు.ఈ రాజకీయ కక్షల పుణ్యమే సుధారాణి పాలిట శాపంగా మారింది. సుధారాణి ఏడు నెలల గర్భవతిగా ఉన్న సమయంలో.. కడుపులో బిడ్డ చనిపోయి, నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతూ చికిత్స పొందుతున్న దయనీయ స్థితిలో ఉన్నారు. కనీస మానవత్వం కూడా ప్రదర్శించకుండా అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆమెను విధుల నుంచి తొలగించారు. 7,500 పనిదినాలను చేరుకోలేదనే సాకుతో ఏపీవో అప్పలరాజు ఈ అన్యాయానికి పాల్పడ్డారని బాధితులు వాపోయారు.ఈ అక్రమ తొలగింపును నిరసిస్తూ సుధారాణి, అక్క లోవదేవి మండల పరిషత్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అయితే, ఈ నిరసనను అణచివేసేందుకు కొయ్యూరు ఎంపీడీవో జేడీవీ ప్రసాద్.. లోవదేవిని అక్కడి నుంచి తొలగించాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం వివాదాస్పదమైంది.

చంద్రబాబు, లోకేశ్‌ల స్పందన:

ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వర్గ రాజకీయాలు, గిడ్డి ఈశ్వరి పాత్రను లోవదేవి నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు వివరించారు. బాధితురాలిని చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. "నీ నిరసన కార్యక్రమంపై నాకు ముందస్తు సమాచారం ఉంది" అని అనడంతో ఆమె అవాక్కయ్యారు.

అనంతరం జరిగిన పూర్తి వివరాలను వివరిస్తూ.. తాము 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 24,391 పనిదినాలు చేయించడం జరిగిందని, దీనివల్ల సెకండ్ వీఆర్పీ అర్హత కూడా వచ్చిందని స్పష్టం చేశారు. స్థానిక నాయకుల రాజకీయ కక్షసాధింపు చర్యలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భరోసా ఇచ్చిన అధినేతలు:



బాధితురాలి గోడును ఆలకించిన చంద్రబాబు, లోకేశ్‌లు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు లోవదేవి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కొయ్యూరు మండలంలో జరుగుతున్న ఈ పరిణామాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ రెన్యువల్ లో భాగంగా మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) సౌజన్యంతో సామజిక సేవా కార్యక్రమాలు.




**మైలవరం, జూలై 25: జనసముద్రం న్యూస్ ప్రతినిధి :(జి అశోక్)**
నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకారవేతనాలు పునరుద్ధరణ కొరకు సేవ కార్యక్రమాలలో భాగంగా మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) సౌజన్యంతో స్వచ్ఛ భారత్ "పచ్చదనం – పరిశుభ్రత" కార్యక్రమము
స్థానిక లకిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకారవేతనాలు పునరుద్ధరణ లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో, మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) సౌజన్యంతో ఈ రోజు 25-07-2026 స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి తెలియజేసారు.
నార్త్ సౌత్ ఫౌండేషన్ హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ వారి ఆదేశాల మేరకు ఉపకారవేతనాలు పునరుద్ధరణ పొందడానికి విద్యార్థిని విద్యార్థులు సంవత్సరం లో 50 గంటలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ధ్రువపత్రం పొందిఉండాలి. మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) వారి సౌజన్యంతో ఈ సంవత్సరం ఉపకారవేతనాలు పునరుద్ధరణ పొందడానికి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు ప్రకృతి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు కాలేజి ప్రాంగణం లోని రహదారులు వెంట పరిసరాలను శుభ్రం చేయించడంతోపాటు ఉద్యానవనం లో "పచ్చదనం – పరిశుభ్రత" కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించామని నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. ఉపకారవేతనాలు పొందినవారు బాగా చదువుకోవడంతోపాటు సమాజానికి తమవంతు సహాయం అందించాలని వైస్ ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ రెడ్డి గారు కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) సభ్యులు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరిప్రసాద్, శీలం ఉమా మహేశ్వర రెడ్డి, నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి, ప్రకృతి క్లబ్ కోఆర్డినేటర్స్ భాగ్యలక్ష్మి, షాహిద నిలోఫర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## తొలి ఏకాదశి సందర్బంగా కీసర శ్రీ హేమాద్రి ఆలయంలో భక్తుల రద్దీ





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
కీసర మండలంలోని రాంపల్లి దాయర వెంకీలోని గుట్టపై ఉన్న శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు.
శనివారంమరియు తొలిఏకాదశి రెండూ కలిసిరావడంతో భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు.
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాము అని ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డీ అన్నారు.ట్రస్ట్ సభ్యులు త్రాగునీరు, ప్రసాదాల పంపిణి వంటి సౌకర్యాలు కల్పించారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థుల ఘన విజయం ఖుతుబోద్దీన్ పాషా



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 25 మెట్పల్లి:**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశంలోని విద్యావేత్తలు, విద్యార్థి లోకం సాధించిన ఘన విజయమని మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు.
ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని ఆరోపించారు.దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు,అవకతవకలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ, వివిధ విద్యార్థి సంఘాలు చేపట్టిన పోరాటాల ఫలితంగానే కేంద్ర మంత్రి తనపదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా, పారదర్శకమైన రీతిలో పోటీ పరీక్షలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## పోలీస్ చట్టాలపై అవగాహన కార్యక్రమం సుజాతనగర్ ఎస్సై కేతారపు కళ్యాణి.



**జనసముద్రం న్యూస్:25 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**
ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ కేశవాపురం బొడ్రాయి సెంటర్ వద్ద ప్రజలకు పోలీస్ వారు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ సమాజంలో
భద్రతను పెంపొందించడానికి సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనలు అలాగే చట్టాలపై ప్రజలకు సుజాతనగర్ రెండవ ఎస్సై కేతారపు కళ్యాణి ఏఎస్ఐ కుదురుపాక రాఘవులు వారి సిబ్బంది వాహనదారులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి పలు అంశాలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన అంశాలు సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలు సోషల్ ఆర్థికపరమైన సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటం ట్రాఫిక్ భద్రత రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ పెట్టుకోవడం సీటు బెల్ట్ ధరించడం వాహనం నడిపే సమయంలో సరైన వాహన పత్రాలు కలిగి ఉండటం అలాగే మహిళా బాలల రక్షణ పోక్సో చట్టం దిశ మహిళా రక్షక నంబర్లు అత్యవసర సహాయం పొందడం అత్యవసర సేవలు ఏదైనా ప్రమాదం జరిగిన లేదా ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం డయల్ 100 కు లేదా 112 నంబర్లను సంప్రదించడం ప్రజలకు నిర్దిష్టంగా సైబర్ మోసాలు ట్రాఫిక్ చట్టాలు మహిళా రక్షణ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు కానిస్టేబుల్ మహేష్ కానిస్టేబుల్ నాగరాజు హోంగార్డు నంద పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ప్రతిభ కనబరిచిన 27 మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేత ప్రతిభకు పేదరికం అడ్డు రాకూడదు:-ఎమ్మెల్యే అంజిబాబు










**భీమవరం జూలై 25 జనసముద్రం ప్రతినిధి**
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో ఈ విద్య సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన 27 మంది విద్యార్థులకు శ్రీతుమ్మలపల్లి మంగరాజు విశ్రాంతి భవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉండి రోడ్డులోని హనుమత్కాళీ వరప్రసాద్ బాబా ఆశ్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చేతుల మీదుగా మెరిట్ స్కాలర్ షిప్స్ ను అందించారు.
**ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ**
భీమవరంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు దాతలు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని, పదో తరగతి, ఇంటర్లో ఈ ఏడాది అత్యధిక శాతంలో ఉత్తీర్ణత సాధించారని, గత దశాబ్ద కాలంగా తుమ్మలపల్లి ట్రస్ట్ ద్వారా విద్య ఆర్థిక ప్రోత్సాహకాలుఅందివ్వడంఅభినందనీయమన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు తుమ్మలపల్లి శివ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు రాకూడదని, ప్రతిభ కలిగినవిద్యార్థులకుప్రోత్సాహంఅందిస్తున్నామన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పదో తరగతి, ఇంటర్ కళాశాలలో 90 శాతం మార్కులతో ప్రతిభ చాటిన 27 మందికి ఒక్కొక్కరికి రూ 2500 చొప్పున నగదు ప్రోత్సహాన్ని అందించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మానేపల్లి సూర్యనారాయణ గుప్తా, నందమూరి రాజేష్, తుమ్మలపల్లి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ అక్క విధులు బాధ్యతలపై మహిళా పోలీసులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మహిళా బాలికల భద్రతకు పోలీస్ అక్క కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి







**జనసముద్రం న్యూస్ జులై:25**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**
ఉబ్బనపల్లి ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలు చేయనున్న పోలీస్ అక్క కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేక అవగాహన సమావేశంను శనివారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు నిర్వహించారు
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు పోలీస్ అక్క గా విద్యాసంస్థలను క్రమం తప్పకుండాసందర్శించివిద్యార్థులతోస్నేహపూర్వకం గా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు
విద్యార్థులకు మహిళల భద్రత బాలల రక్షణ సైబర్ నేరాల నివారణ పోక్సో చట్టం మాదకద్రవ్యాల దుష్పరిణామాలు ర్యాగింగ్ నిరోధం బుల్లీయింగ్ ఈవ్ టీజింగ్ స్టాకింగ్ బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనునిర్భయంగా పోలీసులకు తెలియజేసేలా విశ్వాసాన్ని కల్పించాలని సూచించారు
అదేవిధంగా ఏదైనా నేరానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత షీ టీమ్ ఎస్ హెచ్ ఓ కు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా సమన్వయం చేయాలని ఆదేశించారు విద్యాసంస్థలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి మహిళా పోలీసు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు
పోలీస్ అక్క కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి మహిళలు బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించాలని మహిళా పోలీసు సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ షీటీం ఎస్ హెచ్ ఓ రమాదేవి మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జూలై 26 రిజర్వేషన్ డేను విజయవంతం చేయాలి: తెలంగాణ అంబేద్కర్ సంఘం కరపత్ర ఆవిష్కరణ చెప్యాల ప్రకాష్ పిలుపు



**ఎల్కతుర్తి, జూలై 25(జనసముద్రం)**
హనుమకొండ ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం హైదరాబాద్లో నిర్వహించనున్న రిజర్వేషన్ డే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆవిష్కరించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**
ఛత్రపతి సాహుజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని జూలై 26న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సేన ఆధ్వర్యంలో రిజర్వేషన్ డే సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ముఖ్య అతిథిగా హాజరవుతారని, పలువురు న్యాయవాదులు, సామాజిక ఉద్యమ నాయకులు, మేధావులు పాల్గొని రిజర్వేషన్లు, బీసీ వర్గాల సాధికారత, దళిత క్రైస్తవుల సమస్యలు,ఈడబ్ల్యూఎస్అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ఛత్రపతి సాహుజీ మహారాజ్ దేశంలో తొలిసారిగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయుడని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ల హక్కును కల్పించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.పూలేసాహుజీఅంబేద్కర్ ఆశయాలను సమాజంలో విస్తృతంగా చాటేందుకు ఈ సభను విజయవంతం చేయాలని
పిలుపునిచ్చారు.విద్యార్థులు, మేధావులు,
ఉద్యోగులు, నిరుద్యోగులు, కవులు, కళాకారులు, అంబేద్కర్ భావజాలాన్ని అనుసరించే ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలుగురు రమేష్, ఉపసర్పంచ్ మేకల బాబు, వార్డు సభ్యుడు మారుపాక రవీందర్, పొన్నాల వినోద్ కుమార్, మేకల కిషన్, మణుగూరు జేమ్స్, గడిపే ప్రశాంత్, మేకల శంకర్, మణుగూరు భాస్కర్, మేకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి వేళ శ్రీ పశుపతినాథ్ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ



- వర్షాలు కురవాలని విశేష పూజలు భక్తులతో కిటకిటలాడిన దేవస్థానం
- విశేష పూజలు నిర్వహించిన అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి





**ఎల్కతుర్తి, జూలై 25 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో వెలసిన శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం అత్యంత వైభవంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.
ఈ సందర్భంగా స్వామివారికి వేదమంత్రోచ్ఛారణల నడుమ పంచామృత రుద్రాభిషేకాలు, బిల్వార్చన, సామూహిక అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున పరమశివుని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా భక్తులకుఆయురారోగ్యాలు,ఐశ్వర్యం, సుఖశాంతులు చేకూరుతాయని తెలిపారు.రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భావన ఋషి, కోడం రమేష్, దగ్గు వెంకటేశ్వరరావు, ఉడుత నరసన్న, ఆంధ్రప్రభ ప్రవీణ్, రాకేష్, మహేందర్, తరుణ్, ఠాగూర్, రంజాన్, శ్రీనివాస్, సుశాంత్, విజయ, మమత, సౌందర్య, పూజ, ఆద్విక, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించిన తొలి ఏకాదశి విశేష పూజలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,జూలై 26,2026

# జూలై 26వ తేదీ పాలవంచలో జరుగు తున్న మేరుసంఘ సమావేశాన్నిజయ ప్రదంచేయండి.



**జనసముద్రం న్యూస్ జూలై 25 బ్యూరోచీప్ఉమ్మడి ఖమ్మంజిల్లా.**

తెలంగాణ మేరు సంఘ కార్పొరేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఆహ్వానించి సత్కరించుట గురించి, సంఘ సంక్షేమ కార్యక్రమాల గురించి, మేరు జనాభా సేకరణ మొదలగు విషయాలపై కూలంకషంగా చర్చించి, మేరు కార్పొరేషన్ ద్వారా మన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని జిల్లా మేరు సంఘం అధ్యక్షులు తాళ్ల రవికుమార్ తెలియజేశారు. ఆదివారం పాల్వంచలో మాడిశెట్టి రాజ మనోహర్ ఇంటి వద్ద జరుగుతున్న మేరుసంఘ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కన్వీనర్ అడపా. వెంకటేశ్వరరావు కోకన్వీనర్ తాళ్ల వెంకటేశ్వరరావు హాజరవుతారని మేరు సంఘ బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈసదస్సును జయప్రదం చేయాలని రవికుమార్ కోరారు.

# తీదేడులో సర్ ప్రక్రియపై ఎమ్మెల్యే బాలు నాయక్ విస్తృత పర్యటన

**బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులతో సమావేశం ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని పిలుపు**





**చింతపల్లి, జూలై 25: జనసముద్రంన్యూస్ ప్రతినిధి**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీఎల్ఏలు (బి ఎల్ వో లు), బీఎల్ఓలు (బి ఎల్ వో లు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్ ప్రక్రియలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించడం, అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి బూత్‌లో ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు

తావులేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యేలా చూసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా స్వయంగా ముందుకు వచ్చి సర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో 100 శాతం సర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని బీఎల్ఏలు, బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఓటరి హక్కును కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి తహశీల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ సునీత, మాల్ మార్కెట్ డైరెక్టర్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ ఉలుపాల స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి నాయక్, అంగిరేకుల నాగభూషణం, కొండూరు పవన్ కుమార్, ముచ్చర్ల యాదగిరి, కసారపు శ్రీనివాస్, మాల్ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, నల్లబెల్లి సదానందం, మెండే వెంకటయ్య, కొర్ర రాంసింగ్, సర్ సూపర్వైజర్ రజిత, జీపీఓ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా



**రంగారెడ్డి జిల్లా న్యూస్ (జూలై 25) జనసముద్రం**

మహేశ్వరం మండల పరిధిలోని రావిరాల గ్రామం లో ప్రముఖ పుణ్యక్షేత్రం సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానాన్ని ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందిన ఆయన ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ గుప్తాకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపారు.

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ, సమాజంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆర్టీఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తానని శ్రీకాంత్ గుప్తా తెలిపారు.

# ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25:**

భీమారం గ్రామానికి చెందిన బండి రమేష్, వయస్సు(45) సంవత్సరాలు, అనే వ్యక్తి అనారోగ్య కారణాలతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు భీమారం ఎస్సై ఏ. రాజేందర్, తెలిపారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ బండి రమేష్ అనే వ్యక్తి కి ఆరు నెలల క్రితం బైక్ పై నుండి కింద పడడంతో కాలు రెండు చోట్ల విరగడంతో, అప్పటినుండి చికిత్స తీసుకుంటున్నాడని, మానసికంగా కృంగిపోయి, చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు, మృతునికి భార్య, ఇద్దరూ, పిల్లలు ఉన్నట్టు, మృతుని భార్య బండి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

# వేయిస్తంభాల ఆలయంలో తొలి ఏకాదశి వేళ శతఘటాభిషేకం

- 108 ఘటాలతో వరుణయాగం.. ప్రత్యేక పూజలు
- ఏకాదశ రుద్రాభిషేకం, వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు
- పూజలలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, భక్తులు
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో వర్షాలు కురవాలని వరుణయాగాలు





**హనుమకొండ, జూలై 25 (జనసముద్రం)**

ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి (శయన ఏకాదశి) పురస్కరించుకుని హనుమకొండలోని చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి (వేయిస్తంభాల) దేవాలయంలో శనివారం అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, మంగళవాయిద్యాలు, ఉత్తిష్ఠ గణపతి ఆరాధన అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ నాట్యమంటపంలో వరుణయాగం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా రైతులు పండించిన వరిధాన్యంపై 108 ఘటాలను ఏర్పాటు చేసి, ప్రతి ఘటంపై కొబ్బరికాయలు, కలశాలతో విశేష పూజలు చేశారు. నవగ్రహాలు, అష్టదిక్పాలకులు, వరుణుడు, వాయుదేవుడు తదితర దేవతలను ఆవాహన చేస్తూ వేదపండితులు మూలమంత్రాలతో యాగాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు గట్టు మహేశ్ బాబు, మున్సిపల్ కమిషనర్ వెంకన్న నాయక్, దేవాదాయ శాఖ పరిశీలకురాలు నందనం కవిత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులు "జయ జయ శంకర, హర హర మహాదేవ" నినాదాలతో ఆలయాన్ని మార్మోగించారు.

భక్తులు శివునికి శతఘటాభిషేకం నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు శేషతల్పంపై యోగనిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు నుంచి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు నాలుగునెలలచాతుర్మాసకాలం ప్రారంభమవుతుంది. ఈ కాలంలో యోగులు, సాధువులు, సన్యాసులు, పీఠాధిపతులు చాతుర్మాస దీక్షను ఆచరిస్తారు. ఈ సందర్భంగా భక్తులు ధర్మకార్యాలు, ఉపవాసాలు, జపాలు, పూజలు చేయడం విశేష ఫలితాలను ఇస్తుందని వేదపండితులు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా సుమారు 16 వేల దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

కార్యక్రమంలోప్రధానఅర్చకులు గంగు ఉపేంద్రశర్మ, గంగు మణికంఠ శర్మతో పాటు వేదపండితులు, ఆలయ ఈవో డి అనిల్ కుమార్, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నరసాపురం పీహెచ్‌సీలో ఐటీసీ మిషన్ సునేహ్రా కల్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల బ్లాక్, వైద్య పరికరాల ఎమ్మెల్యే మరియు పిఓ తో ప్రారంభోత్సవం.





**జన సముద్రం న్యూస్ జూలై 25**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ప్రభుత్వ వైద్యశాలలలో కార్పొరేట్ స్థాయిలో గిరిజనులకు వైద్య సేవలు అందించడానికి పీహెచ్ సీ కి వచ్చే రోగులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించే విధంగా మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావలసిన పరికరాలు రోగులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.

శనివారం నాడు దుమ్ముగూడెం మండలం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఐటీసీ మిషన్ సునేహ్రా కల్ (మీఖ) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల బ్లాక్తో పాటు వైద్య పరికరాలను ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ప్రారంభోత్సవం చేసి పీహెచ్‌సీకి వైద్యాధికారులకు అందించారు.

ఈ సందర్భంగా తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే గిరిజన కుటుంబాలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడానికి మా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రకాల వైద్య చికిత్సలు అందిస్తున్నామని అలాగే గిరిజన ప్రాంతాలలో పనిచేసే వైద్య సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. మారుమూల ప్రాంత పి హెచ్ సి లలో పనిచేసే వైద్య సిబ్బంది గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్స్ వర్షాకాలంలో ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని 24 గంటలు గిరిజనులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు.

అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు వైద్య సిబ్బంది కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి వైద్య సేవలు అందిస్తున్నారని, పీహెచ్ఈ లలో రోగులకు వైద్య సేవలతో పాటు పీహెచ్సీ కి వచ్చే ప్రజలకు మరియు రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా ఐటీసీ మిషన్ సున్నేహరకల్ సంస్థ ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య ఆరోగ్యం పారిశుద్ధ్యం మరియు సమగ్ర కమ్యూనిటీ అభివృద్ధి రంగాల్లో సేవలందించడం ఎంతో ప్రశంసనీయమని, గిరిజన ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఇటువంటి మౌలిక సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో నరసాపురం సర్పంచ్ శ్రీమతి కనక రత్నం, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీధర్, పీహెచ్‌సీ వైద్యాధికారి డా. శరత్, ఐటీసీ మిషన్ సునేహ్రాకల్ ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాశ్, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి గీత ప్రవల్లిక, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియ సంస్థ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాకంభరీ నవరాత్రులలో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి

## వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు





**హనుమకొండ, జూలై 25,(జనసముద్రం)**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన కాకతీయుల రాజధాని వరంగల్ లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు శనివారం పదకొండవ రోజుకు చేరుకున్నాయి. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం తిథిమండల దేవతా యజ్ఞంలో భాగంగా కాళీ క్రమానుసారం అమ్మవారి ఉత్సవ మూర్తులకు ఘనా స్వరూపంలో ఇచ్ఛాశక్తిగా,షోడశీ క్రమానుసారం నీలపతాకా నిత్యస్వరూపంలో జ్ఞానశక్తిగా విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ, దశమహావిద్యల్లో ఆద్యవిద్య అయిన కాళీ సపర్యా క్రమంలో ఏకాదశి అధిదేవతగా ఘనా అమ్మవారిని ఆరాధిస్తారని, ఆమె అనుగ్రహంతో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలకు సుభిక్షం కలుగుతుందని తెలిపారు.

అలాగే నీలపతాకా అమ్మవారు వర్షాలకు ఆటంకం కలిగించే దుష్టశక్తులను తొలగించే దైవస్వరూపమని వివరించారు. తొలి ఏకాదశి రోజు నుంచి శ్రీమహావిష్ణువు నాలుగు నెలల పాటు యోగనిద్రలోకి ప్రవేశిస్తాడని,ఈ చాతుర్మాస కాలంలో జగన్మాత సృష్టి పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తుందని,అందువల్ల గణపతి, శివుడు,అమ్మవారి ఆరాధనకు విశేష ప్రాధాన్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, వరంగల్‌హనుమకొండ జిల్లాల పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు.

# పదవికంటే దేశమే గొప్పది బీజేపీ సిద్ధాంతం: ఎర్రోళ్ల రాజు



**ఎల్కతుర్తి, జూలై 25 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి బీజేపీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై స్పందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీకి వ్యక్తులు, పదవులు, పార్టీ కంటే దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ తీసుకున్న నిర్ణయం ద్వారా బీజేపీ సిద్ధాంతం మరోసారి ప్రతిఫలించిందని అన్నారు. బీజేపీదేశభక్తి,క్రమశిక్షణ,జవాబుదారీతనాని కి ప్రతీక అని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే పరిస్థితులు ఎదురైతే పదవులను కూడా త్యాగం చేసే నాయకత్వం బీజేపీకి ఉందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి, యువత భవిష్యత్, పారదర్శక పాలన, అవినీతి రహిత పరిపాలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేసే పార్టీలకు భిన్నంగా, బాధ్యత స్వీకరించడం, నైతిక విలువలను కాపాడడం బీజేపీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే ధైర్యం, చిత్తశుద్ధి భారతీయ జనతా పార్టీ నాయకత్వానికే ఉందని, అదే బీజేపీ సిద్ధాంతం, సంస్కృతి అని ఎర్రోళ్ల రాజు స్పష్టం చేశారు.

# ఆర్టీఈతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

## జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు లబ్ధిదారుల ఘన అభినందనలు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 25**

మల్కాజిగిరి: ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ2009)ను సమర్థవంతంగా అమలు చేస్తూ పేద, నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు విశేష కృషి చేసిన మల్కాజ్‌గిరి జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్‌ను తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2బీహెచ్‌కే జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమ పిల్లలకు శ్రీ చైతన్య, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్), గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, వీఎంఆర్ స్కూల్, జవహర్‌నగర్ పయనీర్ హైస్కూల్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఉచిత సీట్లు లభించడం తమ కుటుంబాలకు ఎంతో ఆనందం, గర్వకారణమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో నాణ్యమైన విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులకు ఆర్టీఈ చట్టం ద్వారా మెరుగైన విద్యను చేరువ చేయడంలో జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ చూపిన చొరవ, సేవాభావం అభినందనీయమని కొనియాడారు.

పేద విద్యార్థుల విద్యాభవిష్యత్తుకు అండగా నిలిచి, వారికి కార్పొరేట్ స్థాయి విద్య అందేలా కృషి చేయడం ద్వారా విద్యా సమానత్వానికి బాటలు వేస్తున్నారని లబ్ధిదారులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్యతో పాటు ఉజ్వల భవిష్యత్తుకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా, పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు కల్పించాలనే అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థులకు సీట్లు లభించేలా నిరంతరం కృషి చేసిన 2బీహెచ్‌కే జేఏసీ నాయకులు, సభ్యుల సేవలను కూడా లబ్ధిదారులు ప్రశంసించారు. పేద కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, డబుల్ బెడ్‌రూమ్ కాలనీల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో శాంతిభద్రతలు,

## నేర నియంత్రణ, పోలీసింగ్ విధానాలపై సమగ్ర సమీక్ష



- ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పారదర్శక, సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు దిశానిర్దేశం
- జగిత్యాల పోలీసుల పనితీరుకు డీఐజీ ప్రశంసలు
- జగిత్యాల జిల్లా పర్యటనలో బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్, ఐపీఎస్ గారు



**జనసముద్రం జగిత్యాల జిల్లా , జూలై 25**

బాసర జోన్ డీఐజీ శ్రీ ఆర్. భాస్కరన్, ఐపీఎస్ జగిత్యాల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం (డీపీఓ) తో పాటు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి జిల్లా పోలీసింగ్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ముందుగా జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్ కి చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ గారు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డులు, ఎఫ్ఐఆర్‌లు, కేసు డైరీలు, సీసీటీఎన్ఎస్ నమోదు, స్టేషన్ పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల తీరును పరిశీలించారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా నమోదు చేసి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, శాస్త్రీయ ఆధారాలతో కేసులను విచారించి కోర్టుల్లో శిక్షల శాతం పెంచే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్ నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భం గా పోలీస్ స్టేషన్ ఆవరణం లో మొక్కను నాట్టారు.

అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న డీఐజీ గారు కార్యాలయ పరిసరాలను పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న వివిధ విభాగాలను సందర్శించారు. ముఖ్యంగా స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (DCRB) కార్యాలయాలను పరిశీలించి నిర్వహిస్తున్న రికార్డులు, డిజిటల్ డేటా నిర్వహణ, సమాచార సేకరణ విధానం, సాంకేతిక వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు.

స్పెషల్ బ్రాంచ్ ద్వారా జిల్లాలో శాంతిభద్రతలకు సంబంధించిన సమాచార సేకరణ, ముందస్తు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, వదంతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఐటీ కోర్ విభాగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల ఛేదనలో సాధిస్తున్న పురోగతిని తెలుసుకున్నారు. సీసీటీవీ విశ్లేషణ, డిజిటల్ ఆధారాల సేకరణ, డేటా అనాలిసిస్, సైబర్ నేరాల దర్యాప్తులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. డీసీఆర్‌బీ కార్యాలయంలో నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, వారెంట్‌లు, నిందితుల వివరాలు, నేర విశ్లేషణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రతి రికార్డు నవీకరించబడేలా చర్యలు తీసుకోవాలని, డేటా ఖచ్చితత్వాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా పోలీసు కార్యాలయం, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని డీఐజీ శ్రీ ఆర్. భాస్కరన్, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

డీఐజీ గారి వెంట జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపిఎస్ గారు, సీఐలు, ఎస్.ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సీటీ ఇండ్ల స్థలాల కేటాయింపులో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి







- త్వరలో అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు
- టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సీటిలో జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇండ్ల స్థలాలలో మొదటి ప్రాధాన్యత రంగారెడ్డి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అవకాశాలు కల్పించాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి కోరారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజె ఐజేయు) మహేశ్వరం, కందుకూరు మండలాల నూతన కార్యవర్గాల సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఫ్యూచర్ సీటిలో హైద్రాబాద్ ప్రాంత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నందున. అదే ప్రాంతంలో ఉన్న రంగారెడ్డి జిల్లాలోని గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న అర్హులైనవారందరికి కుడా ఇండ్ల స్థలాలను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కార్పొరేట్ అసుపత్రుల్లో పనిచేసే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో సహ టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ కృషి చేస్తున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, యూనియన్ ద్వారా గతంలో హెల్త్ ఫాలసీ గడువు ముగిసిందని త్వరలోనే యూనియన్ సభ్యులందరికి 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం త్వరలో కల్పించనున్నట్లు హామి ఇచ్చారు. ఆరోగ్యభీమా,జీవితభీమాగ్రూపులవారిగాచేసుకునేలా ప్రయత్నాలు కోనసాగించాలని సూచించారు.

జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె రాజీలేని పోరాటం చేస్తుందని టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షకార్యదర్శులు సలీంపాషా, మేకల సత్యనారాయణలు అన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపైతమ సంఘం నిరంతరం పనిచేస్తుందని అందులో భాగంగా అర్హులైన జర్నలిస్టులకు, అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు అందేలా కృషిచేస్తున్నామన్నారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహేశ్వరం మండల అధ్యక్షుడిగా దోమ యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముడావత్ కబీర్ చౌహాన్, కోషాధికారిగా గాజుల నర్సింహ్మారావు, కందుకూరు మండల అధ్యక్షుడిగా పెద్ది సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా అలూరి గణేష్, కార్యదర్శిగా కోరెక్క రమేష్, కోషాధికారిగా వెంకట్ నారాయణ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జిల్లాకార్యవర్గ సభ్యులు కటెకొమ్ముల జగన్ రెడ్డి, వేముల కృష్ణ, కోటగల్ల రాజ్ కుమార్, శశిపాల్ రెడ్డి, పాండు యాదవ్. బొక్క సుధాకర్ రెడ్డి, నీలం శ్రీరాములు. బొక్క బాల్ రెడ్డి, సభ్యులు పల్ల నర్సింహ్మాగౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివ్వారం గ్రామంలోనీ గోదావరి పైపులైన్‌ను ఎవరూ వినియోగించరాదు,

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25, 2026:**

మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం శివ్వారం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం గోదావరి నది నుండి ఏర్పాటు చేసిన పైపులైన్‌ను ఎవరు వినియోగించరాదని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. పైప్ లైన్ ను గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి అంజన్ గౌడ్, అక్రమంగా వేలం వేశారనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శనివారం మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) ఈ.ఈ. వెంకటేశ్వర్, డిప్యూటీ ఈఈ కిరణ్ లతో కలిసి విచారణలో భాగంగా గ్రామపంచాయతీని సందర్శించి గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన పైపులైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన మౌలికసదుపాయాలనుఅనధికారికంగావినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఈ పైపులైన్‌ను వినియోగించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్/మిషన్ భగీరథ) అధికారులను ఆదేశించారు. ఇట్టి పైప్ లైన్ ను ఎవరు వినియోగించరాదని తెలుపగా గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా స్పందిస్తూ ఇకపై ఎవరూ ఈ పైపులైన్‌ను ఉపయోగించరాదని తీర్మానం చేశారు.



ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ.ఈ. ఎన్. రాజమల్లయ్య, శివ్వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజన, సర్పంచ్ అంజన్ గౌడ్, వార్డు సభ్యులు, , గ్రామ పెద్ద చల్లా విశ్వంబర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం,

## - ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసానికి ఇది నిదర్శనం:- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25, 2026:**

10 శాతం అదనపు విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య తో కలిసి యు - డైస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో జూలై 25, 2026 నాటి విద్యార్థుల నమోదు నివేదికను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో నమోదైన విద్యార్థుల సంఖ్య కంటే 10 శాతం అదనపు విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని, గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026-27 విద్యా సంవత్సరానికి 47 వేల 379 మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో 45 వేల 350 మంది విద్యార్థులు నమోదయ్యారని, గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికే 2 వేల 278 మంది అదనంగా చేరారని, దీనితో 10 శాతం అదనపు నమోదు లక్ష్యంలో 95.72 శాతం సాధించి మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా 2వ స్థానంలో, జగిత్యాల జిల్లా 3వ స్థానంలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 275 ప్రభుత్వ పాఠశాలలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10 శాతం కంటే అధిక విద్యార్థుల నమోదును సాధించాయని తెలిపారు. మండలాల వారీగా మందమర్రి, జైపూర్ మండలాలు 100 శాతం లక్ష్యాన్ని చేరుకోగా, హాజీపూర్ 99.91 శాతం, నస్పూర్ 99.76 శాతం, భీమారం 98.24 శాతం, నెన్నెల్ 98 శాతం అత్యుత్తమ పురోగతి సాధించాయని తెలిపారు. మొత్తం 18 మండలాలలో 10 మండలాలు 96 నుంచి 100 శాతం వరకు లక్ష్యాన్ని చేరుకున్నాయని తెలిపాతెలిపారు. జూలై 23 నాటి యు - డైస్ గణాంకాల ప్రకారం 3 వేల 352 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అత్యున్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులతో పాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (స్మార్ట్ టీవీలు), ఐ.సి.టి. కంప్యూటర్ ల్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్యను అందిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరంలో 82 పాఠశాలలలో కంప్యూటర్ బోధకులను నియమించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలలో మౌలిక వసతులు బలోపేతం చేయడంతో పాటు 8 అకాడమిక్ పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు రెసిడెన్షియల్ విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్నామని, అవసరమైన వసతి గృహ, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు.



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య, తెలిపిన వివరాల ప్రకారం ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులను తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో స్వయంగా చేర్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లా స్థాయిలో తరచూ జూమ్ సమీక్షలు నిర్వహించడం, మండల విద్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థుల బదిలీలను వేగంగా ఆమోదించడం, 8 అకాడమిక్ పర్యవేక్షణ బృందాల ద్వారా పాఠశాలల పనితీరును మెరుగుపరచడం వంటి చర్యల ఫలితంగానే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని తెలిపారు.

# విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

http://www.janasamudram.com




జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram